


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 4, డిసెంబర్ 2023 | 16 పేజీలు








## ఉమ్మడి నల్లగొండలో

- కాంగ్రెస్ ప్రభంజనానికి ఖంగుతిన్న కారు
- 11 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపు
- సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

# కాంగ్రెస్ హవా













వివరాలు 2లో..

**ప్రభాతవార్త,నల్లగొండ, సూర్యాపేట :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్బవించిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో సీట్లు సాధించలేక అధికారాన్ని చేపట్టలేకపోయారు. ఎట్టకేలకు రాష్ట్ర ఆవిర్భావ అనంతరం మూడవసారి జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ విజయధుందుబి మోగించింది. 12 నియోజకవర్గాల్లో 11 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుని పూర్వ వైభవాన్ని చాటుకుంది. సూర్యాపేట నియోజకవర్గం మినహాయిస్తే మిగిలిన నియోజకవర్గాల్లో విజయబావుటా ఎగురవేసింది. కాంగ్రెస్ ప్రభంజనానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కారు ఖంగుతిన్నది. ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయని ఊహించిన బిఆర్ఎస్ అభ్యర్ధులకు నిరాశే ఎదురైంది. 2018లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ తొమ్మిది స్థానాల్లో గెలుపొందగా కాంగ్రెస్ మూడు చోట్ల మాత్రమే విజయం సాధించింది.

## జిల్లాలో ఆధిక్యతను చాటుకున్న కాంగ్రెస్

మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయబావుటా

సూర్యాపేటలో బిఆర్ఎస్ గెలుపు

### హ్యాట్రిక్ సాధించిన జగదీశ్వర్‌రెడ్డి




16లో...




# ఉమ్మడి నల్లగొండలో కాంగ్రెస్ హవా

మొదటి పేజీ తరువాయి

2019లో తిరిగి ఉప ఎన్నికలు జరగగా హుజూర్‌నగర్, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ గెలుపొందింది. 2022లో జరిగిన ఉప ఎన్నికలో మునుగోడులో కూడా బిఆర్ఎస్ గెలుపొంది. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ మయమైంది. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుకుని కారును ఖంగు తినిపించింది. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం 68,839 ఓట్లతో బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యపై గెలుపొ ందారు. వీరేశానికి 1,33,540 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి లింగయ్యకు 64,701 ఓట్లు వచ్చాయి. మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి 1,19,624 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి 79,034 ఓట్లు వచ్చాయి. రాజగోపాల్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై 40,590 ఓట్ల మెజార్టీతో మిరా ్యలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డికి 1,14,462 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి నలమోతు భాస్కర్‌రావుకు 65,680 ఓట్లు వచ్చాయి. బత్తుల లక్ష్మారెడ్డి 48,782 ఓట్ల మెజార్టీతో భాస్కర్‌రావుపై గెలుపొందారు. గెలుపొందారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డికి 1,19,831 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కు 63,982 ఓట్లు వచ్చాయి. జయవీర్‌రెడ్డి 55,849 ఓట్ల మెజార్టీతో భగత్‌పై గెలుపొందారు. దేవరకొ ండ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్‌కు 1,09,663 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ నాయక్‌కు 80,509 ఓట్లు వచ్చాయి. బాలునాయక్ 29,154 ఓట్ల మెజార్టీతో రవీంద్రకుమార్‌పై గెలుపొందారు. నల్లగొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి 1,07,405 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డికి 53,073 ఓట్లు వచ్చాయి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి 54,332 ఓట్ల మెజార్టీతో భూపాల్‌రెడ్డిపై గెలుపొందారు. భువనగిరి నియోజకకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి 1,02,742 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డికి 76,542 ఓట్లు వచ్చాయి. కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి 26,200 ఓట్ల మెజార్టీతో శేఖర్‌రెడ్డిపై గెలుపొందారు. ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్యకు 1,22,140 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతకు 72,504 ఓట్లు వచ్చాయి. బీర్ల అయిలయ్య 49,636 ఓట్ల మెజార్టీతో గొంగిడి సునీతపై గెలుపొందారు. పలువురు అభ్యర్థులు ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం అత్యధిక మెజార్టీ 68,839 ఓట్లతో గెలుపొందారు. అతి తక్కువ మెజార్టీతో సూర్యాపేట బిఆర్ఎస్ అభ్యర్థి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి 4605 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పలువురు అభ్యర్థులు భారీ మెజార్టీని ఖాతాలో వేసుకొని గత రికార్డులను తిరగరాశారు. వచ్చిన మెజార్టీ పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది. కోమటిరెడ్డి బ్రదర్స్ మునుగోడు, నల్లగొండ నియోజకవర్గాల్లో గెలుపొందగా నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి పద్మావతిరెడ్డి కోదాడలో గెలుపొందారు.

## కౌన్సిలర్ టూ ఎమ్మెల్యే..సామాజిక సేవ నుండి ప్రజాసేవకుడిగా ఎదిగిన బిఎల్ఆర్





-భారీగా అధిక్యతతో మిర్యాలగూడ ఎమ్మెల్యేగా బిఎల్ఆర్

**మిర్యాలగూడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** మిర్యాలగూడ పట్టణంలో 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల ముందు రోజు రాజకీయంగా కాంగ్రెస్ తీర్థం పుచ్చకొని అయన అధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి మంచి ఊపునిచ్చిన సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందిన బిఎల్అర్ అనూహ్యంగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అదివారం ప్రకటించిన ఫలితాలలో భారీ అధిక్యతతో విజయం సాధించారు. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాలతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా మజ్జికపోసి, పెరుగు అన్నం పెట్టి కరోనాకు మందు అందించిన సేవకుడిగా మాత్రమే ప్రజల్లో గుర్తింపు పొందిన బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) తమ సామాజిక సేవను అవహేళన చేసిన వారికి ప్రస్తుత ఫలితాలు చెంపపెట్టులాంటింది. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన తనకు నామినేషన్ ముగింపు రోజు పార్టీ బి-ఫామ్ ఇచ్చినప్పటికీ ప్రజల్లోకి దూసుకెళ్లి తక్కువ సమయంలోనే రాజకీయ ఉందండైయిన తమ సమీప ప్రత్యర్థి బారాస అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుపై 50,281ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఫలితాల లెక్కింపుల్లో భాగంగా మొదట చేపట్టిన పోస్టల్



బ్యాలెట్ నుండి ఈవీఎం బ్యాలెట్ మొదటిరౌండ్‌తో ప్రారంభమైన తన అదిపత్యం చివరి 19 రౌండ్ల వరకు అజేయంగా కొనసాగింది. మిర్యాలగూడ శాసనసభ గత ఎన్నికల చరిత్రను తిరగరాసి బిఎల్అర్ తమ సత్తాను చాటారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం గత 30న జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఒక లక్షా 93వేల 140 పోలు కాగా వాటిలో 1,14,462 ఓట్లు రాగా తమ సమీప ప్రత్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు 65,680 ఓట్లు వచ్చాయి. ఓట్ల లెక్కింపులో భాగం ప్రతిరౌండ్‌లో బిఎల్అర్‌కు పోటీ ఇవ్వలేక భాస్కర్‌రావు చేతులెత్తేశారు. ఓట్ల లెక్కింపు పూర్తి కాగానే మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి చెన్నయ్య ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లుగా దృవపత్రాన్ని అందజేశారు.

### ఘనంగా విజయోత్సవ ర్యాలీలు..బిఎల్అర్‌కు అపూర్వస్వాగతం..

మిర్యాలగూడ నియోజకవర్గంలోని మాడ్గులపల్లి టోల్‌గేట్ నుండి ప్రారంభన విజయోత్సవ ర్యాలీ బిఎల్అర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం పల్లె పల్లెల్లో, మారుమూల గిరిజతండాలతో పాటు పట్టణంలోని వాడవాడల్లో విజయోత్సవ ర్యాలీలు, మార్మోగిపోయాయి. కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, ప్రజలు కాంగ్రెస్ చేతబూని డిజే సౌండ్‌లతో, అటపాటలతో, బాణసంచా కాలుస్తూ భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులుమాదిగ, తమ్మడబోయిన అర్జున్, ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, మాజీ ఎంపిపి ఎస్‌కె జిందా, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, గుండు నరేందర్, జలేందర్‌రెడ్డి, గోదాల జానకిరాంరెడ్డి, జక్కుల యల్లయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నేత సామేలు ప్రజా విజయం

తుంగతుర్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు అసెంబ్లీ ఎన్నికల్లో 50,482 మెజార్టీతో ఘన విజయం చెందిన సందర్భంగా ఆదివారం మండలంలోని గ్రామాల్లో సైతం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధువులు పెద్ద సంఖ్యలో బాంబులు పేల్చి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు మందుల సామేలును గుర్తించి ఏఐసిసి నాయకులు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు కష్టపడి పనిచేయంతో నేడు 50వేలకు పైచిలుకు మెజార్టీని సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. సామేలు గెలుపులో పాలుపంచుకున్న మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ నియోజకవర్గ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఒరుగంటి సత్యనారాయణ, అజయ్‌కుమార్, కొండరాజు, రాంబాబు, పెండం రామూర్తి, ప్రవీణ్‌రెడ్డి, అన్నారం సర్పంచ్ అనూక్ వెంకట్‌రెడ్డి, కటక ముప్పలయ్య, కిష్టయ్య, శ్రీనివాస్, అక్కినపల్లి రాములు, మడిపెద్ది నవీన్, సిద్దిక్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి

మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఫలితాలు రావడంతో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు వాచ్‌మెన్ గదిగోడకు ఉన్న మాజీ సిఎం కెసిఅర్ గ్లాస్‌ఫ్రేమ్‌ని క్యాంపు కార్యాలయం గేట్ ఎదుట పగులగొట్టారు. జోహార్ కేసిఅర్ అంటూ నినాదాలు చేశారు. విషయం తెలిసిన పోలీసులు సిసి కెమెరా అధారంగా నిందితులను విచారిస్తున్నారు.

## ఓడినా అందుబాటులోనే ఉంటా: మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 3 ప్రభాతవార్త




ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తానని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం విడుదల చేసిన ప్రకటనలో ఎన్నికల్లో ఓడినా తాను ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పదేళ్లుగా సహకరించిన నాయకులు, కార్యకర్తలుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలో పనిచేసిన నాయకులు, కార్యకర్తలు బిఅర్ఎస్ శ్రేణులు అధైర్యపడొద్దని తాను అండగా ఉంటానని తెలిపారు.

# డిపాజిట్లు కోల్పోయిన సిపిఎం, బిజెపి అభ్యర్థులు

**మిర్యాలగూడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల్లో భాగంగా అదివారం జరిగిన కౌంటింగ్‌లో మిర్యాలగూడ శాసనసభ ఎన్నికల్లో సిపిఎం పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన జూలకంటి రంగారెడ్డి, బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సాధినేని శ్రీనివాస్‌రావులు తమ డిపాజిట్లను కోల్పోయారు. సిపిఎం, బిజెపి రెండు పార్టీలు జాతీయ పార్టీలుగా గుర్తింపు పొందినప్పటికి అ రెండు పార్టీల అభ్యర్థులు సైతం డిపాజిట్లు కోల్పోవడం మిర్యాలగూడ పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కేవలం 2,970 లోపు ఓట్లు లభించడంతో బిజెపి శ్రేణులు డీలపడ్డారు. ప్రచారంలో సైతం బిజెపి అభ్యర్థి అశించిన తగ్గ విధంగా ప్రచారం చేయలేకపోయారన్న అభిప్రాయం నాయకులు, కార్యకర్తల్లో నెలకొన్న విషయం తెలిసిందే. సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి డిపాజిట్ కోల్పోయినప్పటికీ సిపిఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి, పాలేరు స్థానం నుండి పోటీ చేసిన తమ్మినేని వీరభద్రం కన్నా ఎక్కువ ఓట్లు రంగారెడ్డి సాధించడం గమనార్హం. మిర్యాలగూడ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్,బిఅర్ఎస్, సిపిఎం మధ్య త్రిముఖపోటీగా విస్తృత ప్రచారం మూడు పార్టీలు చేశాయి. 2018 ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి రంగారెడ్డికి సుమారు 11వేలపై ఓట్లు సాధించినప్పటికీ ఈసారి ఎన్నికల్లో గట్టిపోటీ ఇచ్చినప్పటికీ గతం కన్నా తక్కువ ఓట్లు 3,189 సాధించి డిపాజిట్ కోల్పోవడంతో అందరూ అశ్చర్యానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా బిజెపి అభ్యర్థి 2018లో కర్నాటి ప్రభాకర్ పోటీ చేసినప్పటికీ అతను సాధించిన ఓట్ల కన్నా ప్రస్తుత బిజెపి అభ్యర్థి శ్రీనివాస్‌రావు 2,970 ఓట్లు సాధించారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ బిజెపి, సిపిఎం అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడం జరగబోయే స్థానిక సంస్థల్లో ప్రభావం చూపుతుందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

## అయ్యప్ప మాలధారుల మహా పడిపూజ

*నడిగూడెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం గ్రామంలో కాసాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం రాత్రి అయ్యప్ప మాలధారుల మహా పడిపూజ కార్యక్రమం నిర వ్ర హించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప మాల ధారులు ఈ పూజలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు. ఘనంగా భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించారు. 18 పడిమెట్లకు పూజలు చేపట్టారు. పంచామృతాలతో అయ్యప ్ప స్వామికి అభిషేకాలు నిర్వ హించారు. గురుస్వాములు, అయ్యప్ప మాలధారులు స్వామిని స్మరిస్తూ భజనలు చేస్తూ పాటలు పాడడం ఆకట్టుకుంది. మూడు, నాలుగు గంటల పాటు పూజా కార్యక్రమాలను చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగం అనంతరం భిక్షతో కార్యక్రమం ముగిసింది.

## కాంగ్రెస్ కార్యకర్తల విజయోత్సవం

*నడిగూడెం, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆదివారం మండల కేంద్రమైన నడిగూడెంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్స వం నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల హర్షం ప్రకటించారు. కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, నాయకులు హర్షం ప్రకటిస్తూ కాంగ్రెస్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో తప్పనిసరిగా అమలు చేసి చూపిస్తామన్నారు. ప్రజలు కాంగ్రెస్‌పై ఎంతో విశ్వాసాన్ని కలిగి ఉన్నందున వారి ఆశలను పార్టీ వమ్ము చేయదన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



ఆదివారం జరిగిన ఎన్నికల ఫలితాల కౌంటింగ్‌లో కోదాడ శాసనసభ్యురాలిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద పద్మావతి రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడంతో కోదాడ పట్టణంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. మండల పరిధిలోని గుడిబండ, తొగర్రాయి, ఎర్రవరం తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రమాఆలలో ర్యాలీలు నిర్వహిస్తూ బాణసంచా కాల్చుతూ విజయోత్స వ సంబరాలను నిర్వహించుకున్నారు. పట్టణంలో ప్రధాన రహదారిపై పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో ర్యాలీలు నిర్వహించారు. ఖమ్మం క్రాస్ రోడ్ రంగా థియేటర్ చౌరస్తా నాగార్జున లాడ్జి సెంటర్‌లలో బాణసంచా కాలుస్తూ నృత్యాలు చేస్తూ తమ సంతోషాలను వ్యక్తపరిచారు.

## జైవీరుడి జయకేతనంతో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

*పెద్దవూర, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

గత నెల 30వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం లెక్కించడంతో అందులో నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి తన సమీప అభ్యర్థి అయిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన నోముల భగత్‌పై 55,849 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు బాణసంచాలు పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పెద్దవూర, తుంగతుర్తి, రామన్నగూడెం, పర్వేదుల, పులిచర్ల, బట్టుగూడెం గ్రామాలలో యువకులు, మహిళలు డ్యాన్స్ వేసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పబ్బు గిరి, కర్నాటి నర్సి ంహారెడ్డి, ఆంజనేయులు, సిరసనగండ్ల ప్రదీప్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, అంజి, సైదిరెడ్డి, రాంరెడ్డి, శంకర్, వేణు, వెంకన్న, మల్లయ్య, నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ ఎమ్మెల్యేగా ఉత్తం పద్మావతి

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



కోదాడ శాసన సభ్యురాలిగా నలమాద పద్మావతి రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌పై 58వేల ఓట్ల ఆదిఖ్యంతో విజయం సాధించింది. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన కౌంటింగ్ ప్రక్రియలో 19 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించగా మొదటి రౌండ్ నుండే ఆధిక్యతను సాధిస్తూ 58వేల అత్యధిక మెజారిటీని సాధించింది. కోదాడ అసెంబ్లీ బరిలో 34 మంది అభ్యర్థులు ఉండగా ప్రధానంగా పోరు కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య జరిగింది. గత కొద్దికాలం నుండి అక్రమాలు చేస్తున్నాడని కోదాడ నియోజకవర్గం ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తూ వచ్చింది. శాసనసభ ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు 50వేలకు పైగా మెజారిటీతో తనను గెలిపిస్తారని పద్మావతి రెడ్డి చెబుతూ వచ్చిన మాటలు నిజమై అత్యధిక మెజారిటీ సాధించినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలోని సమస్యలను దృష్టిలో పెట్టుకొని సుపరిపాలన అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వేములకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త*



నకిరేకల్ నియోజకవర శాసన సభ్యునిగా ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజి ఎమ్మెల్యే వేముల వీరేశంను పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు మరియు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మార్పు కోరుకున్న నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అభివద్ధి ఫలాలను అందించాలని అందుకు అందరం కలిసి పని చేయాలని వేముల వీరేశం వారితో అన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన తనకు చెర్వుగట్టు దేవాలయంలో ,నార్కట్‌పల్లి అయ్యప్ప గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో నేతగాని కృష్ణ, గడుసు శశిధర్ రెడ్డి, రేగట్టె రాజశేఖర్ రెడ్డి, వారాల రమేశ్, నవీన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరునికి లక్ష పుష్పార్చన

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త*



కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ రామింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.యాద వెంకన్న సునీతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసం సంర్భంగా ఆలయంలో ప్రతీ రోజు ప్రాత: ప్రదోష సమయాలలో కార్తీక దీపారాధన, ప్రతిరోజు పరమేశ్వరునికి పంచామృతాభిషేకములు నిర్వహిస్తున్నారు.పరమేశ్వరునికి ప్రీతికరమైన కార్తీక మాసంలో శివారాధన ఎంతో శుభకరమని అర్చకులు తెలిపారు.కార్యక్రమంలో భక్తులు, గ్రగామస్థులు, రామలింగేశ్వర భక్త బృందం వారు పాల్నొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త*



అతివేగం, అజాగ్రత్తతో జరిగిన ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన నార్కట్‌పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి నుండి విజయవాడ వైపు వేళ్ళే జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ వద్ద శనివారం సాయంత్రం టిఎస్05యుసి0778 నెంబర్ గల కారును డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో ఒక గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొట్టింది.దీంతో తీవ్ర గాయాలపాలైన సదరు వ్యక్తిని చికిత్స నిమిత్తం స్థానిక కామినేని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతి చెందిన వ్యక్తి 45 నుండి 50 సంవత్స రాల వయసు ఉంటుందని, వివరాలు తెలిసిన వారు తమను సంప్రదించాలని నార్కట్‌పల్లి ఎస్సై సైదాబాబు తెలిపారు.

## రఘునాథపురం ఓటర్లకు కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు

*రాజాపేట ప్రభాతవార్త:*



ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల ఫలితాలలో రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో 898 మెజారిటీని ఇచ్చిన గ్రామ ప్రజలు ఆదివారం ఫలితాలలో 49వేల పై చిలుకపై ఘన విజయానికి సహకరించిన నియోజకవర్గ ప్రజనికం, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అనుబంధ సంఘాలకు గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు. కౌంటింగ్ సెంటర్ వద్ద సన్మనించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుడిగే పెంటయ్య గౌడ్, సర్పంచ్ గడిపెల్లి శ్రావణ్ కుమార్, బతెం బాలరాజు, డో కేన భాస్కర్, కలకుంట్ల సంపత్, కటకం ప్రశాంత్, కటకం గనేష్, సమల పరమేష్, గోలి కిరణ్, ఎలిగేటి మధు, ఆడేపు నవీన్, కలకుంట్ల భాస్కర్, బల్ల యదేష్, గడమిది రాజు, బతెం కిరణ్, బతెం అశోక్, తమ్మలి అశోక్ పాల్గొన్నారు. రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో 403 ఓట్ల మెజారిటీ కాంగ్రెస్ పార్టీకి రావడం పట్ల అహర్నిశలు కృసి చేసిన సుధాకర్ చల్లూరు ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. అదేవిధంగా రాజాపేట మండల కేంద్రంలో దాదాపు 900 ఓట్లకు పైగా కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యత లభించడం పట్ల మండల కేంద్ర కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలి

### ...పాండురంగారెడ్డి

*త్రిపురారం,3డిసెంబర్,ప్రభాతవార్త:*

పాశ్చాత్య సంస్కృతి సాంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చి భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రాచుర్యంలోకి తీసుకువచ్చే గ్రామీణ కళాకారులను ప్రోత్స హించాలని బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో నూతనంగా కోలాటం నేర్చిన మహిళా కళాకారులను ప్రోత్స హించేందుకుగాను రేణుక ఎల్లమ్మ తల్లి, దుర్గాభవాని కోలాటబృందాల సభ్యులకు 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి వారిని ప్రోత్స హించారు.ఈ సందర్భంగా కోలాట ప్రాంత సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి ,బాబుసాయిపేట సర్పంచ్ కలగాని శ్రవణ్, రాంరెడ్డి,కృష్ణారెడ్డి, సోమయ్య, ముస్తఫా, అంబటి కృష్ణ,నరసయ్య, ,సైదులు,మునీర్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు ప్రజల రుణం తీర్చుకుంటా

**– యువత,కార్యకర్తలకు అభివాదం**

**– విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

*మునుగోడు డిసెంబర్ 3 ప్రభాతవార్త*

మునుగోడు గడ్డపై 40వేల పైచిలుకు మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని నూతన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో అసెంబ్లీలో కాంగ్రెస్‌ను ప్రతిపక్షం లేకుండా చేసిన రోజునే నిర్ణయించుకున్న కెసిఆర్‌ను ఫాంహౌస్‌కే పరిమితం చేయాలని అనుకున్నానని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో 100 మంది ఎమ్మెల్యేలు వచ్చి ఓడించిన రోజునే మునుగోడు ప్రజలు కెసిఆర్ రిటర్న్ గిఫ్ట్‌గా రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని నిర్ణయించుకున్నారన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది ప్రజల కోసం కెసిఆర్ కుటుంబంకోసంకాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు తెస్తాం. పేదలకు ఇల్లు కట్టిస్తాం పేదోడికి విద్య, వైద్యం అందిస్తాం అన్నారు. నా బలం, బలగం మునుగోడు ప్రజలే అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలకు 11 స్థానాలు గెలిపించి పాపపుపాలనకు చరమగీతం పాడిన ప్రజలకు అభినందనలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ అభిమానులు, యువత పెద్ద మొత్తంలో



పాల్గొని టపాకాయలు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. మీరుణం తీర్చుకుంటానని రాజగోపాల్‌రెడ్డి మాట్లాడు తుండగా యువత సిఎం సిఎం అని కార్యకర్తల నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభం శ్రీనివాసరెడ్డి, నారబోయిన రవి, నల్లగొండ గద్దర్, కాసాల నర్సిరెడ్డి, పోలగోని సత్యం, బూడిద లింగయ్య యాదవ్, నారబోయిన స్వరూపరాణి, పాలకూరి యాదయ్య, జాజుల అంజయ్యగౌడ్, బీమనపల్లి సైదులు, భాస్కర్, జితేందర్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, వెంకన్న, ఎండి. అనవ్వర్

## వేముల వీరేశం గెలుపుతో కాంగ్రెస్ సంబురాలు

*చిట్యాల, డిసెంబర్ 3, ప్రభాతవార్త:*

నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశం గెలుపుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. బాణాసంచా కాలుస్తూ, డప్పు చప్పులకు డ్యాన్సులు వేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య యాదవ్, కౌన్సిలర్‌లు జడల పూలమ్మ, రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, నాయకులు ఇబ్రహీం, సాగర్ల గోవర్ధన్, మారగోని ఆంజనేయులు, పోషబోయిన నర్సింహ, జయారపు శివప్రసాద్, డిసిసి ఉపాధ్యక్షులు పోలక దేవదాసు, ఎద్దులపూరి కృష్ణ, ఏనుగు అంజిరెడ్డి,



కోమటిరెడ్డి రాంరెడ్డి, జిట్టా చంద్రకాంత్, కుక్కల మోహన్, బోడ స్వామి, పోకల యేసు, ఎస్.కె.ఇబ్రహీం, కుక్కల దిలీప్, టిల్లు, ఎండి మోబిన్, జిట్లా రమేష్ తదితరులు ఉన్నారు.

## హస్తగతమైన మునుగోడు నియోజకవర్గం

*మర్రిగూడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా జరిగిన మునుగోడు నియోజకవర్గానికి నవంబర్ 30న ఎన్నికల ఫలితాలను ఆదివారం వెలువడ్డాయి. కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి 1,19,624 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి 79,034 ఓట్లు వచ్చాయి. రాజగోపాల్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై 40,590 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, యువజన కాంగ్రెస్ నాయుకలు గ్రామ గ్రామాన బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పదవులను సైతం లెక్కచేయకుండా సాధించుకున్న తెలంగాణలో గత పది సంవత్సరాలుగా పాలన కొనసాగిస్తున్న కెసిఆర్‌కు గుణపాఠం చెప్పే విధంగా జిల్లాలో 12 స్థానాలకు 11 స్థానాలను గెలిచి మరోసారి నల్లగొండ గడ్డ కాంగ్రెస్ అడ్డా అనే విధంగా తీర్పు ఇచ్చిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసి నల్లగొండ గడ్డ రుణం తీర్చుకుంటుందని కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరాల సందర్భంగా తెలుపుతున్నారు.

## చిట్యాల కాంగ్రెస్‌లో సంబరాలు

*చిట్యాలరూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30న జరిగిన ఎన్నికలలో నకిరేకల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన వేముల వీరేశం చిట్యాల మండలం నుండి 11,207 ఓట్ల ఆధిక్యాన్ని సాధించారు. మండల వ్యాప్తంగా చిట్యాల మున్సిపాలిటితో పాటుగా 18 గ్రామ పంచాయతీలల్లో 46,831 మంది ఓటర్లుండగా ఈ ఎన్నికల్లో 40,894 ఓట్లు పోలయ్యాయి. ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంకు 23,745 ఓట్లును సాధించగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య 12,538 ఓట్లను మాత్రమే సాధించగా, బీజేపీ, సీపీఎం, బీఎస్పీపార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు, నోటాకు 4,611 ఓట్లు వచ్చాయి. మండలవ్యాప్తంగా మొత్తం 52 పోలీంగ్ బూత్‌లు ఉన్నాయి. ఇందులో ఒక పోలీంగ్ బూత్ మినహాయించి అన్ని బూత్‌లలో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం అధిక్యంలోనే ఉన్నారు.

## కాంగ్రెస్ గెలుపు , పార్టీ శ్రేణుల సంబరాలు

*దేవరకొండ,3డిసెంబర్,ప్రభాతవార్త:*



అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ విజయం సాధించింది. దేవరకొండలో కాంగ్రెస్ జెండా ఎగిరింది. బిఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ పై కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ గెలుపొందారు. 30021 ఓట్ల మెజార్టీతో రవీంద్రకుమార్‌పై విజయం సాధించారు. నేనావత్ బాలు నాయక్ గెలుపుతో ఆదివారం దేవరకొండ పట్టణంలో ప్రధాన రహదారులపై విజయోత్సర్యాలి నిర్వహించారు. ప్రతి వార్డులో సంబరాలు మిన్నంటాయి. బాలు నాయక్ గెలుపును హర్షిస్తూ బాణా సంచాకాల్చి, స్వీట్లు పంపిణి చేసుకుని కార్యకర్తలు ఉత్సాహంగా డ్యాన్సులు చేశారు. ఈ ర్యాలీలో మండలంలోని జటావత్ తండా సర్పంచ్ సలహాదారుడు లక్ష్మణ్ పాల్గొని బాలు నాయక్ గెలుపుకు కార్యకర్తలంతా అహర్నిషలు కృషి చేశారని, వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## మునుగోడు వార్త

## కాంగ్రెస్ మిత్రపక్షాల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

*మర్రిగూడ,3డిసెంబర్,ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 40,138 ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిపై గెలుపొందిన సందర్భంగా ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ మిత్రపక్షాలు సిపిఐ , టిడిపి ,బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మర్రిగూడ చౌరస్తాలోని స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహంముందు బాణాసంచా కాల్చి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడినందున ఆనందోత్సావాలతో పరస్పరం స్వీట్లు పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అధినేత్రి సోనియగాంధీ అని ,తెలంగాణలో ఎంతో మంది విద్యార్థులు, నిరుద్యోగులపట్ల నిర్లక్ష్యం వహించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పారని కొనియాడారు. ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా బలనహీన పడిన కాంగ్రెస్‌ను బలోపేతం చేసి పూర్వ వైభవాన్ని తెచ్చిన ఎనుముల రేవంత్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర సిఎంగా చేయాలని కోరారు. ఆయన సిఎం అయితే రాష్ట్రం మరింత అభివృద్ధి అవుతుందని, అవినీతి పరుల గుండెల్లో గుబులు పుట్టించేవిదంగా పాలన కొనసాగిస్తారని రేవంత్‌రెడ్డిపై పలువురు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో కాంగెస్ర్ సిపిఐ, టిడిపి, బిసి సంక్షేమ సంఘ నాయకులు, పాల్గొన్నారు.

## సాగర్‌లో జయకేతనం ఎగరవేసిన జైవీర్‌రెడ్డి


*నాగార్జునసాగర్,డిసెంబర్ 3, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి ప్రత్యర్థి టిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌పై 55,849 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి తనయుడు అతి తక్కువ సమయంలోనే ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషిచేసి విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్న వయస్సులో విజయం సాధించి మరెన్నో పదవులు సాధించాలని ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 63982 ఓట్లు పొందగా బిజెపి అభ్యర్థి 6491ఓట్లు పొందగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 1,19,831 ఓట్లతో విజయం సాధించారు. జైవీర్‌రెడ్డి 55వేల 849 విజయ ఢంక మోగించారు. జైవీర్‌రెడ్డి గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు నియోజకవర్గ మొత్తం సంబురాల్లో మునిగి తెలుతున్నారు.

## జైవీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్లు

*నాగార్జునసాగర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ ఆయనను కలుసుకుని పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఈర్ల రామకృష్ణ మాట్లాడుతూ జైవీర్‌రెడ్డి గెలుపుతో నాగార్జునసాగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ ఉన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ హవా,బిఆర్ఎస్‌ను ఓడించిన ఓటర్లు

### అత్యధిక మెజార్టీతో గెలిచిన వేముల
### సంబరాలలో కాంగ్రెస్ శ్రేణులు
### బాణాసంచాలు, మిఠాయిలతో విజయోత్సవ ర్యాలీ

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త*

ఉమ్మడి జాల్లాలోనే అత్యధిక మెజార్టీతో విజయ దుందుభి మ్రోగించిన కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజ్గకవర్గ శాసన సభ అభ్యర్థి వేముల వీరేశం విజయం పట్ల నార్కట్‌పల్లి మండల కేంద్రంలో విజయోత్సవ వేడుకలు అంబ రాన్నంటాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యం లో ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఘనంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ , రాహుల్ గాంధీల మార్గదర్శకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించిందని, ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు మొత్తం తెలంగాణలోనే కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మ్రోగించిందని, తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పారని ఆయన అన్నారు.కాంప్రగెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండలంలోని అన్ని ప్రధాన కూడళ్లలో ద్విచక్ర వాహన ర్యాలీలను నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి జేజేలు పలికారు.కార్యక్రమంలో పాశం శ్రీనివాస్ రెడ్డి ఎంపిటిసిల ఫోరం



జిల్లా అధ్యక్షుడు, వడ్డె భూపాల్ రెడ్డి యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్, వల్కి శంకర్, ఇడుకుళ్ళ భిక్షమయ్య , సంపత్, వేముల నర్సింహ్మా, జిల్లా చిన్న, సార శంకర్, వేముల నర్సింహ్మా, రాధారపు భిక్షపతి, సల్లా సతీష్, నరేందర్ రెడ్డి, గాయం శ్యాంసుందర్ రెడ్డి, సట్టు సత్తయ్య,రాజశేఖర్ రెడ్డి, మేడి రమేశ్, చిక్కుళ్ళ శివ, యానాల రాంరెడ్డి, సార లింగస్వామి,శివ తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశం

### కాంగ్రెస్‌శ్రేణుల సంబరాలు

*నకిరేకల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త*



నకిరేకల్ శాసనసభ్యునిగా మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం ఘనవిజయం సాధించారు. ఆదివారం వెల్లడించిన ఫలితాల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం తన సమీపప్రత్యర్థి,బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యపై 68,839ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. నియోజకవర్గవ్యాప్తంగా వేముల వీరేశం 1,33,540ఓట్లు సాధించగా, చిరుమర్తికి కేవలం 64,701ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో వేముల వీరేశం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ధృవీకరణపత్రాన్ని అందజేశారు. దీంతో నకిరేకల్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణుల్లో టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండలవ్యాప్తంగా కూడా పెద్దఎత్తున కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.



# వీరేశం గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

### కట్టంగూర్‌లో ఘనస్వాగతం పలికన నాయకులు,కార్యకర్తలు

*కట్టంగూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

గతనెల 30న జరిగిన అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం ఘన విజయం సాధిండంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో పెద్దఎత్తున స్వీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చారు. విజయం సాధించి తొలిసారిగా నల్లగొండ నుంచి నకిరేకల్‌కు వెళ్తున్న వేముల వీరేశానికి మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని రాంనగర్‌లో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు వురు వేముల వీరేశాన్ని పూలమాలలు, శాలువాలతో సన్మానించి టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ జడ్పీటిసి,పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, పార్టీ నాయకులు చెరుకు యాదగిరి, గట్టిగొర్ల సత్తయ్య, ఐతగోని ఝాన్సీనర్సింహగౌడ్, మిట్టపల్లి శివశంకర్, రెడ్డిపల్లి వీరస్వామి, బుచ్చాల వెంకన్న, మర్రి రాజరత్నం,



ముక్కాముల శేఖర్,మేడి విజయ్,మన్నెం మణిదీప్, ఐతగోని సైదులు, మద్దెల గణేష్ తదితరులు ఉన్నారు.

# డిండిలో కాంగ్రెస్ నేతల సంబరాలు

*డిండి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



డిండి మండల కేంద్రంలోని దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బాలునాయక్ గెలుపు పట్ల మండల కేంద్రంలోని పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. కార్య క్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు పున్న దినేష్, మూడావత్ భీముడు, హరిచంద్, మోతీరామ్, మూడవత్ కృష్ణ, పోలా వెంకటేష్, గోవర్ధన్, పర్వతాలు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీ పోరులో బాలు నాయక్‌దే విజయం

*దేవరకొండ,3డిసెంబర్,ప్రభాతవార్త:*

శాసన సభ ఎన్నికల ఓట్లు లెక్కింపు ఆదివారం జరుగగా దేవరకొండ నియోజకవర్గానికి సంబందించి బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మధ్య హోరా హోరీ పోరు సాగింది.251 622 నియోజకవర్గంలో మొత్తం ఓట్లకుగాను 212600 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 1281 పోస్టల్ బ్యాలెట్ ఓట్లుకాగా, 213881 ఓట్లు ఈవిఎం ద్వారా పోలయ్యాయి.కాగా కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్‌కు 111344 ఓట్లు రాగా, ప్రత్యర్థి ,బిఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్‌కు 81323 ఓట్లు,బిజెపి అభ్యర్థి కేతావత్ లాలు నాయక్ 9815ఓట్లు,బిఎస్పీ అభ్యర్థి మూడవత్ వెంకటేష్ చౌహాన్‌కు 4017ఓట్లు , విద్యార్థి రాజకీయ పార్టీ అభ్యర్థి కేతావత్ బాబారామ్‌కు 627,సోషలిస్టు పార్టీ అభ్యర్థి కొర్ర లక్పతికి 692ఓట్లు, తెలంగాణ రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి కేతావత్ రమేష్‌బాబుకు 284 ఓట్లు ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి గుగులోతు రవినాయక్‌కు 244ఓట్లు ,స్వతంత్ర అభ్యర్థులు కిషన్‌కు 299, కేలావత్ వశ్యకు 352, మూడవత్ సీతారాంకు 856 , రమావత్ గోపాల కృష్ణ 1354ఓట్లు, వడ్య శ్రీను 1061ఓట్లు రాగా నోటాకు 1613 ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 13మంది అభ్యర్థులు పోటీ చేయగా, రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ , బిఆర్ఎస్ , బిజెపి, బిఎస్పీ,సోషలిస్టు, తెలంగాణ రిపబ్లిక్, ధర్మసమాజ్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీ చేశారు.

# నకిరేకల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం ఘన విజయం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త:*



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం ఘన విజయం సాధించారు.తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యపై ఏకంగా 68,839ఓట్లతో విజయం సాధించారు. వీరేశంకు 1,33,540 ఓట్లు రాగా చిరుమర్తి లింగయ్యకు కేవలం 64,701 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ బాణాసంచా కాల్చి, గ్రామాల్లో సంబరాలు చేసుకున్నారు.

# చిట్యాల మండలంలో కాంగ్రెస్ పార్టీదే ఆధిక్యం

**చిట్యాల రూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30న జరిగిన ఎన్నికలలో నకిరేకల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన వేముల వీరేశం చిట్యాల మండలం నుండి 11,207 ఓట్ల ఆధిక్యాన్ని సాధించారు. మండల వ్యాప్తంగా చిట్యాల మున్సిపాలిటీతో పాటుగా 18 గ్రామ పంచాయతీలో 46,831 మంది ఓటర్లుండగా ఈ ఎన్నికల్లో 40,894 ఓట్లు పోలయ్యాయి. ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంకు 23,538 ఓట్లను మాత్రమే సాధించగా, బిజెపి, సిపిఎం, బిఎస్‌పి పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు, నోటాకు 4,611ఓట్లు వచ్చాయి. మండల వ్యాప్తంగా మొత్తం 52పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. ఇందులో ఒక పోలింగ్ బూత్ మినహాయించి అన్ని బూత్‌లలో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం ఆధిక్యంలోనే ఉన్నారు. నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం నియోజకవర్గ వ్యాప్తంగా తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యపై 68,839ఓట్ల మెజార్టీతో సాధించగా మొత్తం 1,33,540 ఓట్లను దక్కించుకుని ఘన విజయం సాధించాడు.

# ఘనంగా కాంగ్రెస్ సంబరాలు

*మేళ్ళచెరువు డిసెంబర్ 3 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో,అన్ని గ్రామాలలో హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపొందిన సందర్భంగా కోదాడ నియోజకవర్గంలో నలమాద పద్మావతి ఉత్తమ్‌రెడ్డి గెలుపొందిన సందర్భంగా రాష్ట్ర ంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కానున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వాడ వాడలా ఘనంగా సంబరాలు నిర్వహించారు.తీపి పదార్థాలు పంచారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు,జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి,కాకునూరు భాస్కర్‌రెడ్డి, శెట్టి రామచంద్రరావు, ఇరిగెల రామ కృష్ణారెడ్డి,బండ్ల భిక్షమయ్య,పెండ్లి లచ్చయ్య,ముడెం శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, సాముల శ్రీనివాసరెడ్డి,గజ్జె ల శంకరరెడ్డి, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, చినపంగు బుచ్చయ్యతోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## వలిగొండలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



వలిగొండ ప్రభాతవార్త:
జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. గత 40 సంవత్సరాల నుండి భువనగిరి కిల్లాపై కాంగ్రెస్ జెండా కనుమరుగై నేడు వెలువడిన ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి 26వేల మెజార్టీతో తమ ప్రత్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిపై ఊహించని రీతిలో ఘన విజయం సాధించి భువనగిరి కిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం జరిగింది. వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చడం, స్వీట్ల పంపిణీ చేయడం, రంగులు చల్లుకొని ఆనంద కోలాహాలంతో పురవీధుల గుండా కాంగ్రెస్ జెండాలు చేత పూని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

## సామేలు గెలుపుపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



అడ్డగూడూరు ప్రభాతవార్త:
తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామెలు ఘన విజయం సాధించడంలో అడ్డగూడూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆ పార్టీ శ్రేణులు ఆదివారం సంబరాలు చేసుకున్నాయి. బాణాసంచాలు కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు లింగయ్య యాదవ్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా విజయాలు సాధిస్తుందన్నారు.

## మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

**-ఆలేరులో ఐలయ్యకు దాదాపు 50వేల మెజారిటీ**

**-మార్పు కోసం ప్రజల తీర్పు**

మోటకొండూర్ ప్రభాతవార్త:
ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య దాదాపు 50 వేల భారీ మెజారిటీతో గెలుపొందడంతో మోటకొండూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యువజన, విద్యార్థి నాయకులు మిఠాయిలు పంచుతూ, బాణాసంచా టపాసులు పేల్చుతూ ఊరేగింపులు, ర్యాలీలు తీస్తూ సంబరాలు జరిపారు.



## కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ



మఠంపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త
రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ స్థానిక ఎమ్మెల్యేగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భారీ మెజారీ ్టతో గెలుపొందడంతో మండలవ్యాప్తంగాఉన్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు మండలకేంద్రంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం నుండి ప్రధాన రహదారి వరకుపెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని విజయోత్సవాలు నిర్వహించారు.ప్రధాన రహదారి వద్ద కేక్ కట్‌చేసి అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ్టంలో ఇందిరమ్మరాజ్యం వచ్చిందని,దొరల పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదూరి స్రవ ంతి కిశోర్‌రెడ్డ,వల్లపుదాసు మహేష్,వల్లపుదాసు హనుమంతు,గాలి చిన ్నపరెడ్డి,మాజీ సర్పంచ్ కర్నె వెంకటేశ్వర్లు,దైదా రాయలు,బుడిగె హుస్సేన్,మల్లి కంటి బుచ ్చయ్య, వల్లపుదాసు జోస్,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ గెలుపుతో అంబరాన్నింటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**- కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి హర్షం వ్యక్తం చేసిన నాయకులు**

**- పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి గెలుపు సంబరాలు**



హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 3 ప్రభాతవార్త
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీచేసిన ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 44,888 ఓట్ల మెజార్టీతో ఎమ్మె ల్యేగా గెలుపొందడం పట్ల ఆ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి గెలుపు సంబరాలు చేశారు.పట్టణంలో ఇందిరాసెంటర్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జననేత,హుజూర్‌నగర్ ప్రాంత అభివృద్ధికి గతంలోమంత్రి గా,ప్రస్తుత ఎంపిగా ఎంతో కృషి చేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలుపొందడం ప్రజల గెలుపుగా భావిస్తున్నామని అన్నారు.అలాగే కోదాడ ఎమ్మెల్యేగా పద్మావతి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సైతం భారీ మెజార్టీతో గెలుపొందడం,రెండు నియోజకవర్గాల్లో నాయకులు,కార్యకర్తల ఆనందాలకు అవధులు లే కుండా పోయాయన్నారు.రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ 65స్థానాల వరకు సాధించి అధికారంలోకి రావడంఎంతో సంతోషంగాఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ హుజూర్‌నగర్‌లో భారీ మెజార్టీతో గెలవడానికి కారణమైన ప్రతి ఒక ్కరికి పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో కీలక

మైన మంత్రి పదవి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులకు వచ్చే ్చ అవకాశం ఉందని దీంతో హుజూర్‌నగర్,కోదాడతో పాటు జిల్లా మరింత అభివృద్ధి జరుగుతుం దని,జరగాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి,దొంతిరెడ్డి సంజీవరెడ్డి,అయిల వెంకన్నగౌడ్,గ్రంధాలయ కమిటీ మాజీ చైర్మన్ పిన్నని సంపత్,పిట్టల రవి,తేజావత్ సైదులునాయక్,సైదా,వల్లపు దాసు కృష్ణ,ముశం సత్యనారాయణ,కోడి ఉపేందర్,మలిదశ ఉద్యమకారుడు ఎడ్ల విజయ్,సులువ చం ద్రశేఖర్,పండ్ల హుస్సేన్,కడియాల రామకృష్ణ,వీర్లపా

టి భాస్కర్,లచ్చుమళ్ల నాగేశ్వరరావు,ముక్కంటి తదితరులు

## హుజూర్‌నగర్ విజేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**- 44,888 ఓట్ల మెజార్టీతో గెలుపు**

**- మరోసారి ఉత్తమ్ చేతిలో ఓడిన శానంపూడి సైదిరెడ్డి**



హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త
హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఎరగని నేత నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరోసారి 44,888 ఓట్ల భారీ మెజారీ ్టతో హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి ఆయన మరోసారి గెలిచి హుజూర్‌నగర్‌ను కాంగ్రెస్ కంచుకోటగా నిరూపించారు.ఆయన తన సమీప బిఆర్‌ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిపై 44,888 ఓట్ల భారీ మెజార్ ్టతో గెలుపొంది రికార్డు సృష్టించారు.2018 ఎన్నికలలో 7,466 మెజార్ ్టతో గెలుపొంది అనంతరం రాజీనామా చేసి నల్లగొండ ఎంపిగా పోటీ చేసి ఆయన గెలుపొందారు.ఆ తర్వాత జరిగిన ఉప న్నికల్లో నాటి టిఆర్‌ఎస్,నేటి బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఉత్తమ్ సతీమణి పద్మావతిరెడ్డిపై 43,358 ఓట్లతో గెలుపొందారు.హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2,15,298 ఓటర్లు ఉండగా ఈ ఎన్నికల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి 1,15,320 ఈవిఎం ఓట్లు,1387 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయి.మొత్తం 1,16,707 ఓట్లు ఉత ్తమ్‌కుమార్‌రెడ్డికి రాగా ప్రత్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 71,361 ఈవీఎం ఓట్లు,451 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కలిపి 71,819 ఓట్లు రాగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 44,888 ఓట్ల భారీ మెజార్ ్ట సాధించి హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపొంది తన సత్తాను చాటారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్‌ఎస్ పార్టీల ప్రచారం నువ్వానేనా అన్నట్టు కొనసాగినా చివరకు గెలుపు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిదే కావడం విశేషం.ఓటమి ఎరగని నేతగా మరోసారి హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రంలో కీలకమైన మంత్రి పదవిని పొందే అవకాశం ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఉంది. హుజూర్‌నగర్ కాంగ్రెస్ శ్రేణులు మాత్రం ఉత ్తమ్‌కుమార్‌రెడ్డే రాష్ట్రా నికి సిఎం అవుతాడని పేర్కొంటున్నారు.ఏది ఏమైనా హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్తమ్ గెలుపుపట్ల మంచి జోష్‌లో ఉన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగ దినోత్సవం



నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త
అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వనితాక్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలతాకోటేశ్వరరావు విరాళంగా 25కేజీల బియ్య ం,నగదు అందజేయగా వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి,ఐపిసి గరిణె అరుణకుమారిలు పట్టణానికి చెందిన ముగ్గురు వికలాంగులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్,వనితాక్లబ్ అధ్యక్షురాలువీరవల్లి శ్రీలతాకోటేశ్వం రావు,సెక్రటరీ పొలిశెట్టి సంధ్య,మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్,ఊట్కూరు నటరాజ్,సభ్యులు పివిటి,పాల్వాయి గోపాలకృష్ణ, పరమేశం,గెల్లి మహాలక్ష్మి, సువర్ణ,ఇందిర, రజిత,అనురాధ, అరుణ,రాధిక,వెంపటి లక్ష్మి,స్వాతి,కళ్యాణిలు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలే పార్టీని అధికారంలోకి తెచ్చాయి

**బచ్చన్నపేట, డిసెంబరు3 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగోని బాలకిషన్, వంచ వెంకట్‌రెడ్డి, జంగిటి విద్యానాథ్ అన్నారు. ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో ప్రభుత్వానికి సరిపడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలువడంపై మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చుతూ రేవంత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలతో కేసీఆర్‌ను గద్దెదించారన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఓటమి బాధాకరమని, డబ్బుసంచులతో పల్లా గెలిచాడని, కానీ నైతిక విజయం కొమ్మూరిదేనని అన్నారు. అనంతరం



పేద ప్రజల ప్రభుత్వం వచ్చిందని స్వీట్లు పంచిపెడుతూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నిడికొండ శ్రీనివాస్, పిన్నింటి నారాయణరెడ్డి, కోడూరి మహాత్మాచారి, మోహన్‌రెడ్డి, అఖిల్, ఎల్లయ్య, యూసుఫ్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ విజయం

**చిల్పూర్, డిసెంబరు3 ప్రభాతవార్త :** నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుసందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికి పాదాభివందనం చేస్తున్నట్లు కడియం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆశీర్వదించి ఓట్లు వేసిన ప్రజలకు, తన గెలుపుకోసం అహర్నిశలు కృషిచేసిన పార్టీ కుటుంబ సభ్యులకు కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేక పవనాలు



వీస్తున్నా నాకు రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలు మరొకసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని, జీవితాంతం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. పార్టీ అధికారంలోకి రాలేదని ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఆరునెలల్లో కానీ, సంవత్సరంలోకానీ రెండు సంవత్సరాలలో కానీ మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ వస్తారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు మార్పును కోరుకున్నారని, ప్రజా తీర్పును గౌరవిద్దాం.. తప్పకుండా పటిష్టమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులకు ఎక్కడా భంగం కలిగినా నియోజకవర్గ ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు ఎదురైనా కడియం శ్రీహరి గొంతు ముందుగా లేస్తుందన్నారు. కార్యకర్తలందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నా శక్తి మేరకు నాకున్న వనరుల మేరకు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్‌చారి వర్ధంతి



**పాలకుర్తి, డిసెంబరు3 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు అబ్బోజు యాకస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతచారి 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్దలు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న ఈ తెలంగాణలో బీసీలకు బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందనే ఆశాభావంతో ఆత్మాహుతి చేసుకున్న శ్రీకాంత్‌చారి ఆత్మ క్షోభిస్తుందని, విశ్వ బ్రాహ్మణుల కుటుంబాలకు ఎటువంటి లబ్ధి ఇంతవరకు ఈ ప్రభుత్వంలోజరగలేదని, ఇప్పుడు గెలిచిన ప్రభుత్వమైనా తమ కుటుంబాలను గుర్తించి సంక్షేమ ఫలాలు అందిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. చౌరస్తాలో శ్రీకాంతాచారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల కోశాధికారి కాసోజు సమ్మయ్యచారి, మండల సహాయ కార్యదర్శి కడార్ల భానుచందర్, పట్టణ అధ్యక్షుడు గాంధారి సంపత్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో కూనంనేని గెలుపుపట్ల సీపీఐ సంబురాలు

**రఘునాథపల్లి, డిసెంబరు3 ప్రభాతవార్త :** సాధారణ శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో ఖమ్మం జిల్లా కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థి జలగం వెంకట్రావుపై సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరవును ప్రజలు 23వేల మెజార్టీతో గెలిపించిన సందర్భంగా మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అండర్పాస్ వద్ద సీపీఐ మండలపార్టీ కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 30న జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికలు నిజమైన



ప్రజాస్వామ్యానికి సూచికగా నిలుస్తాయని ఆయన అన్నారు. అదేవిధంగా సాంబశివరావు గెలుపుపట్ల ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీనాయకులు ముప్పిడి ఎల్లయ్య, చాడ ఎల్లయ్య, పండుగ మల్లేశం, బాల్నె ఉదయ్, తోడి శ్రీనివాస్, తోడి రేణుబాబు, జనిగల అంజయ్య, పండుగ మల్లేశం, సురుగు రమేష్, బిర్రు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా పల్లా గెలుపు అభినందనీయం

**బచ్చన్నపేట, డిసెంబరు3 ప్రభాతవార్త :**



జనగామ ఎమ్మెల్యేగా పల్లారాజేశ్వర్‌రెడ్డి గెలుపు అభినందనీయమని నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని బీఆర్ఎస్‌నాయకులు వడ్డెపల్లి మల్లారెడ్డి, గుర్రపు బాలరాజు, వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి.షబ్బీర్, అజీమ్ ఆధ్వరయంలో మండలకేంద్రంలో పల్లా ఘనవిజయంపై బాణసంచా కాలుస్తూ ర్యాలీ, విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం పనిచేసే వారిని ఈ ప్రాంత ప్రజలు ఎన్నుకోవడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

**రఘునాథపల్లి, డిసెంబరు3 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక సీట్లు రావడం, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా మండలకేంద్రంలోని అండర్‌పాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి డీజే చప్పుళ్ల మధ్య సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## పల్లా గెలుపుతో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

**తరిగొప్పుల, డిసెంబరు3 ప్రభాతవార్త :**



నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఘనవిజయం సాధించినందుకు గాను తరిగొప్పుల మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పార్టీ శ్రేణులు ఆదివారం బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, సర్పంచ్ దామెర ప్రభుదాస్, చిలువేరు లింగం, చెన్నూరి సంజీవ, అంకం రాజారాం, సుంకరి రాజయ్య, వెంకటేష్,జైపాల్, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రఘునాధపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు

**-సామూహిక వ్రతాలు**

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘునాధపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక మాసం పురస్కరించుకొని సామూహిక వనభోజనాలు, సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టిమర్రి సమీపంలోని జల్లి మోహన్ వ్యవసాయ భాయి వద్ద తోటలో వ్రత పూజలు జరిపారు. అర్చక స్వాములు చంద్రశేఖర శర్మ సత్యనారాయణ స్వామి వ్రత పూజలను నిర్వహించగా పలువురు దంపతులు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వెలిగించారు. కార్తీక మాసం సందర్భంగా బ్రహ్మోత్తములు చంద్రశేఖర దంపతులకు దీపా దానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్తీక మాస విశిష్టతను సత్యనారాయణ స్వామి వ్రత పూజల, ఉసరి చెట్టు పూజల ఫలితాలను వివరించారు. ఏటా కార్తీకమాసంలో వనభోజనాలు, వ్రత పూజలు రఘునాధపురం ఆర్యవైశ్య సంఘం నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రఘునాధపురం ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అండర్-19 క్రికెట్ జట్టులో ఎంపికైన రాజాపేట యశ్వీర్ గౌడ్

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట వాస్తవ్యుడు వుట్కూరి రాజ్‌కుమార్ కుమారుడు యశ్వీర్ గౌడ్ అండర్-19 క్రికెట్ హైదరాబాదుకి ఎంపికయ్యారు. ఆదివారం కుటుంబ సభ్యులు వివరాలు చెప్పారు. గుజరాత్‌లో జరిగే బీసీసీఐ ప్రతిష్టాత్మక విజయన మార్చంట్ ట్రోఫీకి ఎంపిక కావడం గర్వించతగ్గ శుభా పరిణామము, యశ్వీర్ గౌడ్ ఎంపిక పట్ల రాజాపేట వాసులు, కుటుంబ సభ్యులు అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

# కట్టంగూర్ మండలంలో కాంగ్రెస్‌పార్టీ హవా

**10వేలకుపైగా మెజార్టీ**
**మల్లారం మినహా అంతటా కాంగ్రెస్‌దే మెజార్టీ**

*కట్టంగూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

నవంబర్ 30న జరిగిన నకిరేకల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కట్టంగూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీ సాధించింది. మండలవ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీకి 10వేల 3 ఓట్ల మెజార్టీ వచ్చింది. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశానికి మండలవ్యాప్తంగా 19641 ఓట్లు పోలుకాగా అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు 9638ఓట్లు పోలైనాయి. మండలంలోని 40 బూతులలో అధికార బిఆర్ఎస్‌పార్టీకి మండలం లోని మల్లారం మినహా ఎక్కడ కూడా కాంగ్రెస పార్టీపై ఆధికత్యను సాధించలేదు. కాంగ్రెస్‌పార్టీ మండలంలోని 40బూతులలో 39బూతులలో మెజార్టీని సాధించింది. పిట్టంపల్లిలోని రెండు బూతులలో 1391ఓట్లు పోలవ్వగా కాంగ్రెస్‌పార్టీకి 775 ఓట్లు పోలు కాగా, అధికార బిఆర్ఎస్‌పార్టీకి 507 పోలైనవి. ఇస్మాయిల్‌పల్లిలో 893ఓట్లు పోలుకాగా కాంగ్రెస్‌పార్టీకి 476 రాగా, బిఆం ఎస్‌కు 297 ఓట్లు వచ్చాయి. పామన్‌గుండ్లలో 884ఓట్లు పోలుకాగా కాంగ్రెస్‌పార్టీకి 432 ఓట్లు రాగా బిఆర్ఎస్‌కు 390ఓట్లు, ఎరసాని గూడెంలోని బూత్‌లో 903ఓట్లకు గాను కాంగ్రెస్‌పార్టీకి 563 ఓట్లు పోలుకాగా బిఆర్ఎస్‌కు 216ఓట్లు పోలైనవి. అదేవిధంగా పరడలోని రెండు బూతులలో 1747ఓట్లు పోలవ్వగా కాంగ్రెస్‌పార్టీకి 1148 ఓట్లు రాగా, బిఆర్ఎస్ పార్టీకి 462ఓట్లు పోలైనవి. ఈదులూరులోని మూడు బూతులలో కలిపి 2421 ఓట్లు పోలవ్వగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశానికి 1457ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు 653ఓట్లు పోలైనవి. నారగూడెంలో 993 ఓట్లు పోలవ్వగా కాంగ్రెస్‌పార్టీకి 633ఓట్లు రాగా, బిఆర్ఎస్‌కు 259ఓట్లు వచ్చాయి. పందెనపల్లిలోని 733 ఓట్లు పోలు కాగా



కాంగ్రెస్‌పార్టీకి 428ఓట్లు రాగా, బిఆర్ఎస్‌కు 229ఓట్లు రాగా, కురుమర్తిలో 1774ఓట్లుకు కాంగ్రెస్‌పార్టీకి 1155ఓట్లు రాగా, బిఆర్ఎస్‌కు 499ఓట్లు మునుకుంట్లలోని రెండు బూతులలో 1765 ఓట్లకు గాను కాంగ్రెస్‌పార్టీకి 984రాగా, బిఆర్ఎస్‌పార్టీకి 566ఓట్లు పోలైనవి. కలిమెరలోని రెండు బూతులలో 1284ఓట్లు పోలవ్వగా కాంగ్రెస్‌పార్టీకి 872ఓట్లు రాగా, బిఆర్ఎస్‌కు 285ఓట్లు పోలైనవి. దుగినవెల్లిలోని రెండు బూతులలో 1417ఓట్లకు గాను కాంగ్రెస్‌పార్టీకి 863ఓట్లు రాగా బిఆర్ఎస్‌కు 388ఓట్లు వచ్చాయి. ముత్యాలమ్మగూడెంలోని రెండు బూతులలోని 1584 ఓట్లు పోలుకాగా కాంగ్రెస్‌పార్టీకి 1005ఓట్లు రాగా, బిఆర్ఎస్‌కు 476ఓట్లు వచ్చాయి. అదేవిధంగా కట్టంగూర్ మండలకేంద్రంలోని 6బూతులలో 4935ఓట్లు పోలుకాగా కాంగ్రెస్‌పార్టీకి 3109ఓట్లు రాగా, బిఆర్ఎస్‌కు 1407ఓట్లు వచ్చాయి. బొల్లేపల్లిలోని రెండు బూతులలో 1835ఓట్లు పోలవ్వగా కాంగ్రెస్‌పార్టీకి 1117ఓట్లు రాగా, బిఆర్ఎస్‌కు 624ఓట్లు వచ్చాయి. నూతనంగా ఏర్పాటైన మల్లారం గ్రామపంచాయతీలోని ఒకే ఒక్క బూతులో 464ఓట్లు పోలుకాగా అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి 260ఓట్లు రాగా, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థికి 173ఓట్లు వచ్చాయి. రామచంద్రాపురంలోని బూతులో 640 ఓట్లు పోలుకాగా కాంగ్రెస్‌పార్టీకి 397ఓట్లు రాగా, బిఆర్ఎస్‌కు 210ఓట్లు వచ్చాయి. అదేవిధంగా మేజర్ గ్రామపంచాయతీ అయిన అయిటిపాములలోని నాలుగు బూతులలో కలిపి 3242ఓట్లు పోలుకాగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వీరేశానికి 1919ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తికి 949ఓట్లు వచ్చాయి. రసూల్ గూడెంలో 829ఓట్లు పోలుకాగా కాంగ్రెస్‌పార్టీకి 523ఓట్లు రాగా, బిఆర్ఎస్‌కు 243ఓట్లు వచ్చాయి. చెర్వుఅన్నారంలోని రెండు బూతులలో 1818ఓట్లు పోలుకాగా కాంగ్రెస్‌పార్టీకి 1127ఓట్లు రాగా, బిఆర్ఎస్‌కు 373 ఓట్లు పోలైనవి. గార్లబాయిగూడెంలోని బూతులో 887ఓట్లు పోలుకాగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశానికి 485ఓట్లు రాగా, బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు 345ఓట్లు పోలైనవి. అదేవిధంగా మండల వ్యాప్తంగా 32439ఓట్లు పోలుకాగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీచేసి నకిరేకల్ శాసనసభ్యునిగా గెలుపొందిన వేముల వీరేశానికి 19641ఓట్లు రాగా, ఎమ్మెల్యే,బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు 9638ఓట్లు వచ్చాయి. అదేవిధంగా సిపిఎం పార్టీ నుంచి పోటీ చేసిన బొజ్జ చిన్నవెంకులుకు మండలవ్యాప్తంగా 541ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి నకిరెకంటి మొగులయ్యకు 660ఓట్లు రాగా, బిఎస్‌పి అభ్యర్థి మేడి ప్రియదర్శినికి 404ఓట్లు వచ్చాయి. అదే విధంగా నోటాకు 124ఓట్లు వచ్చాయి. ఏదిఏమైనా కాంగ్రెస్‌పార్టీలో నకిరేకల్ అసెంబ్లీని ఆ ఆపార్టీ అభ్యర్థి వేముల వీరేశం గెల్చుకోవడంతో పాటు తెలంగాణలో ఆ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనబడుతుండగా అధికార బిఆర్ఎస్‌పార్టీలో ఎమ్మెల్యే చిరుమర్తి ఓడిపోవడంతోపాటు తెలంగాణలో అధికారం కోల్పోవడంతో ఒకింత నైరాశ్యం నెలకొంది.

# యాదాద్రి జిల్లాలో కాంగ్రెస్ విజయ కేతనం

**-ఆలేరు బీర్ల ఐలయ్య మెజారిటీ 48,900**
**-భువనగిరిలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి మెజారిటీ 26,202**
**-ప్రతి రౌండ్, పోస్టల్ బ్యాలెట్‌లోను కాంగ్రెస్ అభ్యర్థులకు కొనసాగిన మెజార్టీ**
**-10 రౌండ్‌లోని కౌంటింగ్ హాల్‌లో నుండి నిష్క్రమించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి**

*భువనగిరి ప్రభాతవార్త:*

ఎంతో ఉత్కంఠంగా జరిగిన శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఊహించని మెజార్టీ రావడంతో విజయం అందుకున్న ఆలేరు, భోనగిరి, కాంగ్రెస్ అభ్యర్థులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు ప్రతి రౌండ్‌లో ఆలేరు అభ్యర్థి బీర్ల ఐలయ్య తన సమీప బీఆర్ఎస్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిపై మెజార్టీ సాధిస్తూ వచ్చారు. అదేవిధంగా భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిపై ప్రతి రౌండ్‌లో మెజార్టీ సాధిస్తూ వచ్చారు. 10 రౌండ్ల వరకు కౌంటింగ్ హాల్‌లో కూర్చున్న గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డిలు ఓడిపోతున్నామని భావించి హాల్ నుండి నిష్కరించారు. ప్రతి రౌండ్‌లో ఊహించని విధంగా కాంగ్రెస్‌కు వస్తున్న మెజార్టీని చూసి బీఆర్ఎస్ అభ్యర్థులు అవాక్కయ్యారు. వారికి మెజార్టీ వస్తాయనుకున్న మండలాలు, గ్రామాలలో కూడా మెజార్టీ రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు 1,20,363 ఓటు రాగా, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి 71,707 ఓట్లు మాత్రమే వచ్చాయి. బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్‌కు 9,504 ఓట్లు వచ్చి డిపాజిట్



కోల్పోయారు. కాంగ్రెస్ అభ్యర్థి బీఆర్ఎస్‌పై 48,656 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డికి 1,02,744 ఓట్లు రాగా బీఆర్ఎసన అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డికి 76,542 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డికి 9,200 ఓట్లు మాత్రమే వచ్చి డిపాజిట్ కోల్పోయారు. కాంగ్రెస్ అభ్యర్థి 26,202 ఓట్ల మెజారిటీతో విజయదుందబి మోగించారు. పోస్టల్ బ్యాలెట్ హాలో సైతం నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ సాధించారు. మొత్తం పోస్టల్ ఓట్లు 1139 కాగా కాంగ్రెస్‌కు 670 బీఆర్ఎస్‌కు 250 ఓట్లు వచ్చాయి. 440 ఓట్ల మెజార్టీ కాంగ్రెస్ పార్టీ సాధించింది. ఆలేరు నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1032 కాగా కాంగ్రెస్ అభ్యర్థికి 739, బీఆర్ఎస్ అభ్యర్థికి 191 ఓట్లు వచ్చాయి. 548 ఓట్ల మెజార్టీ కాంగ్రెస్ సాధించింది. రెండు నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించినట్లుగా ఎన్నికల అధికారుల నుండి ధృవీకరణ పత్రం తీసుకున్నానంతరం మీడియాతో కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీర్ల ఐలయ్యలు మాట్లాడుతూ.. ఈ విజయం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు




అంకితం చేస్తున్నామన్నారు. తమ విజయం కోసం అహర్నివలు పనిచేసిన కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన అన్నిటిని తీర్చడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి ఈ విజయం బహుమతిగా అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ అధికారంలోకి రానున్న సందర్భంలో అభివృద్ధి భువనగిరి ఆలేరు నియోజకవర్గంలో అన్ని రంగాల్లో జరుగుతుందని, అందుకు పనిచేసి నియోజకవర్గాల్లో ప్రధాన సమస్యలాన్నిటిని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.





# జైవీర్‌కు జై కొట్టిన సాగర్ జనం





- రికార్డు మెజార్టీ 55,849 ఓట్లతో విజయం
- గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుః జైవీర్‌రెడ్డి
- ప్రజా తీర్పును గౌరవిస్తాః నోముల భగత్
- డిపాజిట్ కోల్పోయిన బీజేపీ అభ్యర్థి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 3ః*

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కుందూర జైవీర్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టి గెలుపుకు జైకొట్టారు. నియోజకవర్గంలో 2,00,235 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డికి 1,19,831 ఓట్లు రాగా సమీప బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కు 63,982 ఓట్లు వచ్చాయి. దీంతో కుందూరు జైవీర్‌రెడ్డికి 55,849 ఓట్ల అధిక్యతతో తన సమీప అభ్యర్థి నోముల భగత్‌పై ఘనవిజయం సాధించారు. నియోజకవర్గంలోని ఓట్ల లెక్కింపు ప్రక్రియ 22 రౌండ్లుగా విభజించి ప్రతి రౌండ్‌కు 14 బూత్‌ల లెక్కింపును కొనసాగించారు. మొదటి రౌండ్ నుంచి 22వ రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి రౌండ్ రౌండ్‌కు అధిక్యతను ప్రదర్శిస్తూ వచ్చారు. ప్రతి రౌండ్‌లనూ మెజార్టీ వచ్చింది. ఏ ఒక్క రౌండ్‌లో కూడా బీఆర్ఎస్ అభ్యర్థి భగత్‌కు మెజార్టీ రాలేదు. చలకుర్తి, నాగార్జునసాగర్ నియోజకవర్గాలు ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మెజార్టీతో జైవీర్‌రెడ్డి రికార్డు సాధించారు. ఇప్పటి వరకు వారి తండ్రి కుందూరు జానారెడ్డి 1999 ఎన్నికల్లో 29,710 ఓట్ల మెజార్టీతో గెలుపొందార. వారి రికార్డును నేడు జైవీర్‌అధిగమించారు.

**పోస్టల్ బ్యాలెట్‌లోనూ అధిక్యతః** నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 1975 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయగా కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డికి 1265 ఓట్లు రాగా, సమీప బీఆర్ఎస్ అభ్యర్థి భగత్‌కు 461 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి కంకణాల నివేదితరెడ్డికి 66 ఓట్లు వచ్చాయి. దీంతో కుందూరు జైవీర్‌కు పోస్టల్ బ్యాలెట్‌లో తన సమీప అభ్యర్థి భగత్‌పై 804 ఓట్ల అధిక్యత సాధించారు.

**డిపాజిట్ కోల్పోయిన బీజేపీ అభ్యర్థిః** బీజేపీ అభ్యర్థి కంకణాల నివేదితరెడ్డి 6,425 ఓట్లు వచ్చాయి. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్‌లో 66 ఓట్లు వచ్చాయి. దీంతో బీజేపీ అభ్యర్థి ఈఎన్నికల్లో తన డిపాజిట్‌ను కోల్పోయింది. పోటీ చేసిన అభ్యర్థి పోలైన ఓట్లలో 16 శాతం ఓట్లు సాధించినట్లైతే డిపాజిట్‌కు అర్హత సాధిస్తారు.

**గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, జైవీర్‌రెడ్డిః** నా గెలుపుకు శ్రమించిన నా తండ్రి కుందూరు జానారెడ్డి, సోదరులు రఘువీర్‌రెడ్డి ప్రతి కార్యకర్తకు, అభిమానులకు, ప్రజలకు ధణ్యవాదాలు తెలుపుతున్నారు. నిత్యం మీ మధ్యే ఉంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చేందుకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేస్తాను.

**ప్రజా తీర్పును గౌరవిస్తా, నోముల భగత్ః** ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తానని నాకు ఓటు వేసిన శ్రేణులకు ప్రజలకు ధన్యవాదాలని, మీ మధ్యనే ఉంటూ నా లాయర్ వృత్తిని కొనసాగిస్తూ నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు.

# భువనగిరిలో కాంగ్రెస్ గెలుపు పట్ల హర్షం

*బీబీనగర్, డిసెంబర్, 3 ప్రభాతవార్త*

భువనగిరి నియోజకవర్గంలో 40 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గెలవడం ఆనందంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్ అన్నారు. మండల వ్యాప్తంగా భువనగిరి ఎమ్మెల్యే గా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గెలుపు పట్ల సంబరాలను నిర్వహించారు. మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల మార్పు కోరుకున్నారని, అందువల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగురవేయడం జరిగిందన్నారు. కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం చెందిందన్నారు. బిఆర్ఎస్ దొరల పాలన నుంచి విముక్తి కలిగిందన్నారు. భువనగిరిలో 40 ఏళ్ల కళ నెరవేరిందన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజాల వెంకటేశం, గడ్డం బాలక్రిష్ణగౌడ్, మనోహర్, శ్రీనివాస్‌రెడ్డి, బద్దం వాసుదేవరెడ్డి, బెండ ప్రవీణ్, భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

**కొండమడుగులో విజయోత్సవాలు..**

నియోజవకర్గంలో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఈ సందర్భంగా బాణా సంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి



విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, మాజీ సర్పంచు సుర్వి వేణు, ఉప సర్పంచు రంగా కృష్ణవేణి గోపాల్‌గౌడ్, పంజాల ఆంజనేయులుగౌడ్, చంద్రగాని కొండల్, అరిగె శ్రీధర్, ఎండి.అఫ్రోజ్ అలీ, దేశం ముత్యాలు, శ్రీనివాస్, ఆకుల శేషు, హనుమంతరావు, నాగరాజు, తోట మహేష్, మునిగళ్ల కృష్ణ, దేశం విజయ్ తదితరులున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 3ః*

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ్నా హాలియా మున్సిపాలిటీలోని బస్టాండ్ అవరణలో అదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పీఅర్‌టీయు టీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు కోమటిరెడ్డి నర్సింహారెడ్డి సహాకారంతో పీఅర్‌టీయు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు మందా సైదులురావుగతౌమ్ అధ్వర్యంలో దివ్యాంగులను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ దివ్యాంగులను సన్మానించడం అభినందనీయమని, వారి అభివృద్ధికి తమ వంతుగాగా అన్ని విధాల కృషి చేస్తామన్నారు. దివ్యాంగుల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని రకాల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అన్నెపాక శ్రీను, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ఒగిరాల శ్రీధర్‌రావు, పేర్ల రాములు, నాగెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున, గౌస్, వీరయ్య, ఈగల రవి, తదితరులు పాల్గొన్నారు.



# కోమటిరెడ్డి గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణుల హర్షం

*చౌటుప్పల్, డిసెంబర్, 3 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కేసిఆర్ పాలనపై ప్రజలు విరక్తి చెంది మార్పు కోరుకున్నారని, అందులో భాగంగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. మునుగోడు లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రవీందర్, చింతల రాజు, వక్క శ్రీనాధ్, పాలమాకుల వెంకటేశం, జానీబాబు, చింతల రవీందర్‌రెడ్డి, చెరుకు లింగస్వామి, ఆవుల ఏసు, పల్సం శ్రీను, శ్రీకాంత్, దయాకర్‌రెడ్డి, మహేందర్, లింగస్వామి, శంకర్, వెంకటేశం తదితరులున్నారు. ఈ కార ్యక్రమంలో అదే విధంగా స్థానిక 17,18వ వార్డుల్లో నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ రాజు, కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, చింతల సాయిలు, కాసోజు గోవర్ధన్‌చారి, లింగాచారి, గుర్రం వెంకటేశం, కాసోజు లింగాచారి, ఒర్సు రాజు, కాసోజు కిరణ్, ముత్యాల గణేష్, కాసోజు కిరణ్, దొడ్డి అఖిల్, పస్తం మల్లేశం తదితరులున్నారు.

# చిలుకూరులో కాంగ్రెస్ మిత్రపక్షాల సంబరాలు

*చిలుకూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త ;*



కోదాడ ఎమ్మెల్యేగా ఉత్తమ్ పద్మావతిరెడ్డి, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిం చడం పట్ల చిలుకూరు వివిద గ్రామాలలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి కార్య కర్తలు ఆనందోత్సవాలతో బాణాసంచాలు కాల్చుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి తెలంగాణ ఏర్పడ్డపదేళ్లకు సంపూర్ణ మెజార్టీతో తెలంగాణ ప్రభుత్వాన్ని అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రపక్షాల నాయకులు యడవెల్లి పుల్లారావు, ఎస్‌కె సోందు, సాయబెల్లి, ఆంజనేయులు, బాలెబోయిన రాంబాబు.రవి, ముక్క లక్ష్మీ నారాయణ, కొండా సోమయ్య,సాతులూరి గుర్వయ్య,నూకపంగు గుర్వయ్య ,సిరాపురపు శ్రీను, శ్రీమ న్నారాయణ తదితరులున్నారు.

# చింతపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

*చింతపల్లి ప్రభాతవార్తః*



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయాడంఖ మ్రోగించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆనందలకు అవదులే లేవు. దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో చింతపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కేక్‌లు కట్ చేసి, ఆటపాటలతో బాణా సంచాకాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. చింతపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ ముచర్ల యాదగిరి ఆధ్వర్యంలో, కుర్మేడు గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో, మాట్ పట్టణ కేంరదంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో విజయోస్తావా ర్యాలీలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి బాలు నాయక్ తోటే సాధ్యమన్నారు. మండలంలో 5330 భారీ మెజారిటీ అందించి అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ విజయం కోసం శ్రమించిన కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# నర్సంపేట గడ్డపై ఎగిరిన కాంగ్రెస్ జెండా

**-19వేల మెజార్టీతో గెలుపొందిన దొంతి**

**-సంబరాల్లో మునిగిన కాంగ్రెస్ శ్రేణులు**





**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

శాసన సభ ఎన్నికల్లో హోరాహోరిగా సాగిన పోటీలో ఎట్టకేలకు కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి 19376 ఓట్ల మెజార్టీతో గెలుపొంది నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచు కోటలా ఉన్న నర్సంపేటలో 1994 నుంచి బూర్జువ పార్టీలు పాగా వేసి అధికారాన్ని కైవసం చేసుకోవడం మొదలుపెట్టింది. 1972 నుంచి 1994 వరకు ఏకంగా ఐదు సార్లు కమ్యూనిస్టు యోదుడు ఓంకార్ గెలుపొందగా 1994లో తెలుగుదేశం పార్టీ తరుపున రేవూరి ప్రకాష్‌రెడ్డి 99లో తిరిగి ఆయనే రెండోసారి గెలుపొందారు. 2004లో బిఆర్ఎస్ పార్టీ తరుపున కాంబంపాటి లక్ష్మారెడ్డి గెలుపొందారు. 2009లో మహ కూటమి తరుపున రేవూరి మూడోసారి 2014లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో దొంతి మాధవరెడ్డి స్వాతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2018లో టిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన దొంతి మాధవరెడ్డి గెలుపొందారు. ఆదివారం వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో ఉదయం 9గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో మొదటి మూడు రౌండ్లలలో బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదిక్యాన్ని కనబర్చగా అక్కడి నుండి ఏకంగా 21 రౌండ్ల వరకు దొంతి మాధవరెడ్డి ప్రతి రౌండ్‌కు మెజార్టీని సాధించారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా మార్పు కోరుకున్నట్లే ఇక్కడ కూడా మార్పును కోరుకొని దొంతికి పట్టం కట్టారు. ఓటింగ్ సరళిని రౌండ్ల వారిగా పరిశీలిస్తే ఇవిధంగా ఉన్నాయి. మొదటి రౌండ్ కాంగ్రెస్ 4233 ఓట్లు బిఆర్ఎస్ 4573 ఓట్లు, రెండో రౌండ్ కాంగ్రెస్ 8692 ఓట్లు బిఆర్ఎస్ 9085 ఓట్లు, మూడో రౌండ్ కాంగ్రెస్ 13197, బిఆర్ఎస్ 13336, నాల్గో రౌండ్ కాంగ్రెస్ కాంగ్రెస్ 17529 ఓట్లు బిఆర్ఎస్ 17366, ఐదో రౌండ్ కాంగ్రెస్ 22141 ఓట్లు బిఆర్ఎస్ 22115 ఓట్లు, ఆరవ రౌండ్ కాంగ్రెస్ 26557 ఓట్లు బిఆర్ఎస్ 26570 ఓట్లు, 7వ రౌండ్ కాంగ్రెస్ 32533 ఓట్లు బిఆర్ఎస్ 31273 ఓట్లు, 8వ రౌండ్ కాంగ్రెస్ 38035 ఓట్లు బిఆర్ఎస్ 35727 ఓట్లు, 9వ రౌండ్ కాంగ్రెస్ 43484 ఓట్లు బిఆర్ఎస్ 40388, పదవ రౌండ్ కాంగ్రెస్ 48500 ఓట్లు బిఆర్ఎస్ 44260 ఓట్లు, 11వ రౌండ్ కాంగ్రెస్ 53435ఓట్లు బిఆర్ఎస్ 47909 ఓట్లు, 12వ రౌండ్ కాంగ్రెస్ 59613 ఓట్లు బిఆర్ఎస్ 51745 ఓట్లు, 13వ రౌండ్ కాంగ్రెస్ 65746 ఓట్లు, బిఆర్ఎస్ 55720 ఓట్లు, 14వ రౌండ్ కాంగ్రెస్ 70620 ఓట్లు బిఆర్ఎస్ 59171 ఓట్లు, 15వ రౌండ్ కాంగ్రెస్ 77055 బిఆర్ఎస్ 62786, 16వ రౌండ్ కాంగ్రెస్ 82301, బిఆర్ఎస్ 66948 ఓట్లు, 17వ రౌండ్ కాంగ్రెస్ 87061 బిఆర్ఎస్ 71153, 18వ రౌండ్ కాంగ్రెస్ 92017 బిఆర్ఎస్ 75422, 19వ రౌండ్ 97125, బిఆర్ఎస్ 79625, 20వ రౌండ్ కాంగ్రెస్ 101871 బిఆర్ఎస్ 83912, 21వ రౌండ్ 103181, బిఆర్ఎస్ 85001 ఓట్లు సాధించారు. దొంతి మాధవరెడ్డి పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలుపుకొని 19376 ఓట్లతో గెలుపొందారు. దీంతో నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించు కున్నారు.

**నల్లబెల్లిలో..**

నల్లబెల్లి మండల కేంద్రంలోని ఎన్నికల ఫలితాల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందడంతో మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీలతో పాటు బాణాసంచాలు పేల్చి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి గెలుపొందడంతో మండలంలో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే దొంతి స్వగ్రామం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే మండల కేంద్రం చెన్నారావుపేట, అక్కల్‌చెడతో పాటు వివిధ గ్రామాల్లో బాణాసంచాపేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్‌ల ఆధ్వర్యంలో హర్షాతిరేకం వ్యక్తం చేశారు. మండలానికి చెందిన వ్యక్తి రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఎంతో గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యమే బీఆర్ఎస్‌కు పట్టిన గతి



**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసిన ఉద్యమకారులను పట్టించుకోక పోవడం వల్లే బిఆర్ఎస్ ప్రభుత్వానికి నేడు రాష్ట్రంలో ఈ గతి పట్టిందని తెలంగాణ జనమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తు ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫేసర్ కోదండరాం సారథ్యంలో పార్టీతకతీతంగా జేపీసీగా ఏర్పడి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలందరు వ్యాపాం వేత్తలు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు విద్యాసంస్థలు లాయర్లు, డాక్టర్లు ఇంజనీర్లు, విద్యార్థులు అందరు ఏకమై కోదండరాం సార్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్నామని దుర దృష్టకరం దాదాపు 1200 పై చిలుకు విద్యా ర్థులు వారి ప్రాణాలు త్యాగం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం అదే అదునుగా టిఆర్ఎస్ ఉద్యమాన్ని హైజాక్ చేసి రెండు సార్లు తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి రెండు సార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందన్నారు. కాని తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరుగని కృషి చేసిన ఉద్యమకారు లను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేద న్నారు. నిరుద్యోగులను విస్మరించి వారి ప్రాణాలతో చలగాటమాడింద న్నారు. అందుకే బిఆర్ఎస్‌ను ప్రజలు చిత్తుగా ఓడించారని ఆయన అన్నారు.

# 56ఏండ్ల తర్వాత నర్సంపేటలో గెలిచిన హస్తం

**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి అనూహ్యమైన విజయం సాధించడంతో నర్సంపేట నియోజకవర్గంలో 56 ఏండ్ల తర్వాత హస్తం గుర్తుతో గెలుపొందిన సంఘటన చోటుచేసుకుంది. 1967లో కాంగ్రెస్ పార్టీ తరుపున కేఎస్.రెడ్డి గెలుపొందినప్పటికి ఆయనకు చేతి గుర్తు కాకుండా వేరే గుర్తుపై గెలుపొందారు. తర్వాత 1972 నుంచి 94 వరకు కాంగ్రెస్ పార్టీ ఓడిపోతూనే ఉంది. 2014లో దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున టిక్కెట్ ఆశించినప్పటికి అదిష్టానం ఇవ్వకపోవడంతో కత్తివెంకటస్వామికి కేటాయించగా చేయి గుర్తు మరోసారి ఓడిపోయింది. దొంతి మాధవరెడ్డి ఆటో గుర్తుతో గెలుపొందినప్పటికి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018లో కాంగ్రెస్ పార్టీ తరుపున టిక్కెట్ తెచ్చుకున్న మాధవరెడ్డికి చేయి గుర్తు వచ్చినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున నిలబడి చేయి గుర్తుపై



అనూహ్యమైన విజయం సాధించడంతో సుధీర్ఘకాలం అనంతరం నర్సంపేటలో చేయి గుర్తు ప్రాముఖ్యతను సంతరించుకుంది.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు.. ఆర్టీసి ఉద్యోగుల జీవితాల్లో వెలుగు

**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**



ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఆర్టీసి ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నిండబోతుందని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల కాలంలో కేసిఆర్ ఒక్క రూపాయి జీతం పెంచకుండా ఆర్టీసి ఉద్యోగుల ఆకలి చావులకు కారణమయ్యాడని ఆయన దుయ్యబట్టారు. 2019లో 55 రోజుల సమ్మెలో కేసిఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకుండా 40మంది ఆర్టీసి ఉద్యోగులకు కారణమయ్యాడని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆర్టీసి ఉద్యోగులకు రావలసిన రెండు ప్రధానమైన పెండింగ్ పీఆర్సీలను బకాయిలను అమలు చేయకుండా కేసిఆర్ ఆర్టీసి ఉద్యోగులను నట్టేట ముంచాడన్నారు. ఇక ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఆర్టీసి కార్మికుల కష్టాలు, సమస్యలు తీరే మంచి రోజులొచ్చాయని వేణు సంతోషం వ్యక్తం చేశారు.

## అవినీతి పాలన పోవాలని కాంగ్రెస్‌కు పట్టం కట్టారు: దొంతి

**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**



రాష్ట్రంలో అవినీతి పాలనను అంతమొందించాలనే లక్ష్యంతోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం విజయం గెలుపొందిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి తన గెలుపుకు అంకితం చేస్తున్నానని అన్నారు. ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాభోయే ఐదేళ్లలో ప్రభుత్వ సహకారంతో నర్సంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని, నిత్యం ప్రజాసమస్యలపై స్పందిస్తానని అన్నారు.

## కాంగ్రెస్ గెలుపు పట్ల సంబరాలు



## చేసుకుంటున్న కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు3 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రంలోనూతన ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో విజయం సాధించినందుకు కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం యూనివర్శిటీ మొదటి గేటు వద్ద ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ సిహెచ్.రాజ్‌కుమార్, జరుపుల చందులాల్, డాక్టర్ నాగయ్య, చంద్రశేఖర్, డాక్టర్ రమేష్, డాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు



**తిరుమలగిరి 03 ప్రభాతవార్త**

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు భారీ విజయం సాధించడంతో తిరుమలగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం తెలంగాణ చౌరస్తాలో సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి, నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరేష్, జమ్మిలాల్, అంబేద్కర్, లక్ష్మయ్య, వెంకన్న, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో గెలిచిన మందుల సామేలు

**తిరుమలగిరి 03 ప్రభాతవార్త**



2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులలో ఆదివారం ప్రకటించిన ఫలితాలలో తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు భారీ మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలుకు 1,27,436 ఓట్లు రాగా ప్రస్తుత ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌కు 77,453 ఓట్లు లభించాయి. గాదరి కిషోర్‌కుమార్‌పై మందుల సామేలు పోస్టల్ బ్యాలెట్‌తో కలుపుకొని 51482 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మొట్టమొదటిగా మోత్కూరు మండలం నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగా ప్రతి రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు ఆధిక్యంతోనే దూసుకు వెళ్లాడు.

## మనిమద్దెలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ



**శాలిగౌరారం 03 ప్రభాతవార్త**

తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామంలో 74, 75 బూత్‌లలో 342 ఓట్ల మెజార్టీతో మందుల సామేలు చెయ్యి గుర్తుపై ఓటు వేసి వారియర్స్ లాగా పనిచేసి మందుల సామేలు గెలుపులో భాగస్వామ్యమయ్యారు. అలాగే గెలిచిన ఆనందంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రామశాఖ అధ్యక్షులు గొల్ల రామచంద్రు, మాజీ సర్పంచ్ మేడి ఎల్లయ్య, భూపతి శ్రీనివాస్‌గౌడ్, దొంతూరి శంకర్, కత్తుల ఆంజనేయులు, బొడ్డుపల్లి జానీ, కత్తుల సాయికుమార్, దొంతూరి అనిల్, గొల్ల మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందులకే పట్టం కట్టిన నియోజకవర్గ ప్రజలు



**నాగారం 03 ప్రభాతవార్త**

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెలంగాణ నిజమైన ఉద్యమకారుడు మందుల సామేలుకు నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారు. తుంగతుర్తి నియోజకవర్గ చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీకి 50,200 అత్యధిక మెజార్టీని ఇచ్చి సువర్ణ అక్షరాలతో చరిత్ర లిఖించారు. కాంగ్రెస్ అభ్యర్థి సామెల్‌కు నాగారం మండల ప్రజానీకం 6861 ఓట్ల మెజార్టీని కానుకగా అందించారు. 10 ఏండ్ల నిరీక్షణ తర్వాత మార్పు కోరుకున్న ప్రజలు మందులకు పట్టం కట్టి ప్రజా తీర్పును వెలువరించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంచి టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య, సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, పాశం యాదవరెడ్డి, పానుగంటి నరసింహారెడ్డి, ఎలమకంటి సోమయ్య, రాజేష్, అశోక్‌రెడ్డి, బయ్యం వెంకన్న, కన్నెబోయిన అంజయ్య, ముకుందరెడ్డి, సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలునాయక్‌కు ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**కొండమల్లేపల్లి 03 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఆదివారం దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన నేనావత్ బాలునాయక్ నల్గొండ జిల్లాలో నిర్వహించిన ఎలక్షన్ కౌంటింగ్ హాల్ నుండి దేవరకొండకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన నేనావత్ బాలునాయక్ మార్గ మధ్యలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా చేరుకొని ఘనంగా స్వాగతం పలికారు. గుమ్మడవల్లి గ్రామం నుండి కొండమల్లేపల్లి చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి పటాసులు కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలోని చౌరస్తాకు చేరుకున్న ఎమ్మెల్యే బాలునాయక్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శ్రేణులకు నమస్కరించి కృతజ్ఞతలు తెలుపుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పార్లమెంట్ టిపిసిసి కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు దూదిపాల శ్రీధర్‌రెడ్డి, జాలె నరసింహారెడ్డి, అలంపల్లి నరసింహ, నల్లగాసు జాన్ యాదవ్, వడ్త్య దేవేందర్ నాయక్, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వేమన్‌రెడ్డి, గంధం సురేష్, జగన్‌నాయక్, రాణి, రాజు, శ్రీరాములు, రాకేష్ నాయక్, మంగ్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ షేక్ జహంగీర్, పెద్దిశెట్టి సత్యనారాయణ, వరికుప్పల శ్రీను, ఖదీర్, సేవానాయక్ పాల్గొన్నారు.

## జయవీర్‌రెడ్డి గెలుపు పట్ల కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**నిడమనూరు, నవంబరు 29, ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి 55,849 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ తీసి బాణాసంచాకాలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. కొన్ని గ్రామాల్లో కేక్‌కట్ చేసి కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పార్టీ నాయకులతో కలిసి సంబురాలు జరుపుకున్నారు. 12 స్థానాలకు గాను 11 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సతీష్, విశ్వనాథుల రమేష్, మేరెడ్డి వెంకటరెడ్డి, రాహుల్, ఉన్నం చిన్న వీరయ్య, మంగినపల్లి వెంకటయ్య, ప్రభాకర్, మాజీ ఎంపిటిసి మేరుగు మధు, కుందూరు లక్ష్మారెడ్డి, శ్యామ్, గడ్డం శ్రీను, కొత్తపల్లి యాదగిరి, చిత్రం మల్లయ్య, తుకారాం కాశయ్య, నాగేందర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలు



**పెన్‌పహాడ్, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే ఫలితాలు ఆదివారం వెల్లడిగా కాంగ్రెస్ 65 స్థానాలను గెలుపొంది అధికారంలోకి రావడంతో మండల కేంద్రంతో పాటు లింగాల, నారాయణగూడెం, గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, దొంగరి గోపి, మామిడి చంద్రంగౌడ్, ఒగ్గు రవి, లోడంగి నగేస్, ఒగ్గు క్రాంతి, బొల్క సైదులు, గజ్జెల సైదిరెడ్డి, కొండా సైదులు, గండమల్ల సైదులు, మేకల సైదులు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జయవీర్‌రెడ్డి గెలుపు పట్ల కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**తిరుమలగిరి సాగర్, డిసెంబరు 03, ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి 55,849 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ తీసి బాణాసంచాకాలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఆదివారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని రంగుండ్ల, కొంపెల్లి, రాజవరం, చిల్కాపురం, యల్లాపురం, బోయగూడెంతో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు పార్టీ నాయకులతో కలిసి సంబురాలు జరుపుకున్నారు. 12 స్థానాలకు గాను 11 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో నాగెండ్ల భాస్కర్‌రెడ్డి, పిట్టల కృష్ణ, షేక్ అక్రమ్, పాడిగపాటి నర్సింహారెడ్డి, శాగం గోపినాథ్‌రెడ్డి, నల్లబోతు సైదులు, భిక్షపతి, అనుముల అంజయ్య, చిన్న భాస్కర్, సాంబాబు, నాగార్జున, శివలింగాచారి, వినయ్‌కుమార్, నవీన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఉద్యమ నేత సామేలు ప్రజా విజయం

**తుంగతుర్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు అసెంబ్లీ ఎన్నికల్లో 50,482 మెజార్టీతో ఘన విజయం చెందిన సందర్భంగా ఆదివారం మండలంలోని గ్రామాల్లో సైతం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధువులు పెద్ద సంఖ్యలో బాంబులు పేల్చి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు మందుల సామేలును గుర్తించి ఏఐసిసి నాయకులు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు కష్టపడి పనిచేయంతో నేడు 50వేలకు పైచిలుకు మెజార్టీని సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. సామేలు గెలుపులో పాలుపంచుకున్న మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ నియోజకవర్గ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఒరుగంటి సత్యనారాయణ, అజయ్‌కుమార్, కొండరాజు, రాంబాబు, పెండం రామూర్తి, ప్రవీణ్‌రెడ్డి, అన్నారం సర్పంచ్ అనూక్ వెంకట్‌రెడ్డి, కటక ముప్పలయ్య, కిష్టయ్య, శ్రీనివాస్, అక్కినపల్లి రాములు, మడిపెద్ది నవీన్, సిద్దిక్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



# భూపాలపల్లి హస్తగతం

**కాంగ్రేస్ పార్టీకి 52699 మెజార్టీ**

**హస్తం గాలికి కారు బేజారు**

**కాంగ్రేస్ శ్రేణుల్లో సంబరాలు**

**ఎంఎల్ఎగా గండ్ర సత్యనారాయణరావు ఎన్నిక**



భూపాలపల్లి, డిసెంబర్03, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజక వర్గం హస్తగతం అయింది. బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిపై 50 వేల పై చిలుకు ఓట్ల తేడాతో కాంగ్రేస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు గెలుపొందారు. పోలైన ఓట్లు 225784 కాగా అందులో కాంగ్రేస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకు 122266 ఓట్లు పోలవగా, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి 70176 ఓట్లు పోలయ్యాయి. మూడవ స్థానంలో బీజేపి అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి 14731 ఓట్లు పోలవగా, ఇండిపెండెంట్ ఇతరులు 20 మంది అభ్యర్థులు తమ డిపాజిట్లు కోల్పోయారు. బిఆర్ఎస్ అభ్యర్థి కన్నా కాంగ్రేస్ అభ్యర్థికి 52699 ఓట్లు అధిక్యతను చాటారు. కాంగ్రేస్ పార్టీకి సీపీఐ, తెలంగాణ జనసమితి, వైఎస్సార్ తెలంగాణ పార్టీ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి ఎన్నికల ప్రచారంలో పాల్గోనటం కాంగ్రేస్ పార్టీ గెలుపుకు దోహదపడింది. రెండు సార్లు అసెంబ్లీకి పోటి చేసి ఓడి పోయిన గండ్ర సత్యనారాయణరావుకు భూపాలపల్లి నియోజక వర్గ ప్రజలు సానుభూతిని వ్యక్తపరుస్తూ మూడవ సారి అసెంబ్లీకి పంపటం కోసం తమ ఓటు వేసి గెలిపించారు. గెలుపోందిన గండ్ర సత్యనారాయణ రావుకు రిటర్నింగ్ అధికారి రమాదేవి గెలుపోందినట్లు పత్రంను అందజేశారు.

### రౌండ్ రౌండ్‌లో పెరిగిన ఆధిక్యత

భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలో శాయంపేట, రేగొండ, గోరికొత్తపల్లి, భూపాలపల్లి, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల పరిధిలో ఎన్నికల అధికారులు 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా గత నెల 30న ఓటింగ్ జరిగింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి చేపట్టగా, తొలుత పోస్టల్ బ్యాలెట్ పత్రాలను కట్టలుగా కట్టిన అనంతరం వీవీ ప్యాట్‌లను ఓపెన్ చేశారు. నియోజక వర్గ పరిధిలో 23 రౌండ్ల లెక్కింపును అధికారులు, సిబ్బంది చేపట్టారు. మొదటి రౌండ్ నుండి 23 రౌండ్ వరకు కాంగ్రేస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కన్నా ఆధిక్యతను చాటారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1215 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా కాంగ్రేస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకు 850, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి 241, బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డికి 121 ఓట్లు పోలయ్యాయి. కౌంటింగ్ కేంద్రంకు వచ్చిన బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ఓటింగ్ తీరునూ చూసి కౌటింగ్ మధ్య నుండి వెళ్లిపోవటం జరిగింది.

### హస్తం గాలికి కారు బేజారు

భూపాలపల్లి నియోజక వర్గంలో హస్తం గాలికి కారు బేజారయింది. 23 రౌండ్ల లెక్కింపు జరుగగా ఆది నుండి కాంగ్రేస్ అభ్యర్థి తన ఆధిక్యతను ప్రదర్శించారు. సీఎం కేసిఆర్ విడుదల చేసిన మానిఫేస్టో తెలంగాణ ప్రజలు తిరస్కరించి కాంగ్రేస్ పార్టీ విడుదల చేసిన గ్యారంటీ కార్డుకు పట్టం కట్టారు. మహాలక్ష్మీ, గృహలక్ష్మి, యువ వికాసం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకంకు నియోజక వర్గ ప్రజలు ఆకర్షితులై తమ ఓటును హస్తం గుర్తుకు ఓసి 10 ఏండ్ల కేసిఆర్ పాలనకు చరమగీతం పాడారు. అంతే కాకుండా రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల కల్పన, అమరుల తల్లిదండ్రులకు రూ. 25 వేల పెన్షన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 18 ఏళ్ల పైబడిన విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుద్యోగులకు రూ. 4 వేల నిరుద్యోగ బృతి, అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షలు, ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతంకు పెంపుతో పాటు ఎస్సీ వర్గీకరణ, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి వంటి పథకాలను కాంగ్రేస్ పార్టీ ప్రజలకు వద్దకు తీసుకుపోవటం వారి గెలుపుకు సహకారం అందించాయి. బిఆర్ఎస్ పార్టీ గత 10 ఏళ్ల నుండి చేసిన అభివృద్ధి, అధికారంలోకి వస్తే చేసే పథకాలను ప్రజలు తిరస్కరించారు. అదే విధంగా బీజేపి పార్టీ అభ్యర్థి ఎటువంటి పోటీ ఇవ్వలేక పోయారు. ఎన్నికల ప్రక్రియ నాటి నుండి కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు తమదైన శైలిలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ రాంనర్సింహారెడ్డి, గాదర్ల అశోక్ తదితరులు, జిల్లా కాంగ్రేస్ నాయకుల సహకారంతో భూపాలపల్లి పట్టణంతో పాటు ఇతర మండలాల్లో మిత్ర పార్టీలతో కలసి ప్రచారం చేయటం జరిగింది. బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించటం కోసం సీఎం కేసిఆర్ సైతం ఎన్నికల ప్రచార సభ నిర్వహించినప్పటికి కాంగ్రేస్ అభ్యర్థి గెలుపును ఆపలేకపోయారు.

| రౌండ్ | కాంగ్రేస్ అభ్యర్థికి పడిన ఓట్లు | బిఆర్ఎస్ అభ్యర్థికి వచ్చిన ఓట్లు | బీజేపి అభ్యర్థికి పడిన ఓట్లు |
|---|---|---|---|
| 1, | 4985 | 2970 | 423 |
| 2, | 5098 | 2816 | 623 |
| 3, | 4988 | 2774 | 680 |
| 4, | 5932 | 3158 | 527 |
| 5, | 4853 | 3166 | 260 |
| 6, | 6292 | 3598 | 419 |
| 7, | 4575 | 3129 | 491 |
| 8, | 5273 | 2868 | 479 |
| 9, | 5814 | 3560 | 432 |
| 10, | 6443 | 2863 | 403 |
| 11, | 6438 | 3095 | 333 |
| 12, | 5194 | 3516 | 681 |
| 13, | 4974 | 2992 | 891 |
| 14, | 5130 | 3097 | 734 |
| 15, | 5566 | 3476 | 756 |
| 16, | 6399 | 3243 | 886 |
| 17, | 4683 | 3143 | 989 |
| 18, | 5102 | 3599 | 1059 |
| 19, | 5553 | 2891 | 908 |
| 20, | 5183 | 2613 | 536 |
| 21, | 4652 | 2717 | 656 |
| 22, | 5524 | 2921 | 751 |
| 23, | 3615 | 1971 | 688 |
| | 122231 | 70256 | 14731 |

### కాంగ్రేస్ కార్యకర్తల సంబరాలు

భూపాలపల్లి నియోజక వర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వంను ఏర్పాటు చేయనుండటంతో ఆ పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంతో పాటు ఇతర మండలాలు, భూపాలపల్లి పట్టణంలో కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. సింగరేణి గనుల వద్ద ఐఎన్‌టియుసి, ఏఐటియుసి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. నియోజక వర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తల ఆయా మండల కేంద్రాల్లో సంబరాలను జరుపుకున్నారు.

# గనుల వద్ద నేడు సంబరాలు



భూపాలపల్లి, డిసెంబర్03, ప్రభాతవార్త

కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అత్యధిక మెజార్టీతో గెలుపొందుటకు సహకరించిన సింగరేణి కార్మికులకు ధన్యవాదములు తెలపటం కోసం ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు జరుపుకోవటం జరుగుతుందని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ప్రకటించారు. గండ్ర సత్యనారాయణరావు అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుభి మోగించిన క్రమంలో సోమవారం కేటికే 1,5,6,8 గనులతో పాటు ఓసీపీలలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకోవటం జరుగుతుందని అన్నారు. ఈ సంబరాలకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అదే విధంగా కాంగ్రేస్ పార్టీ విజయం కోసం శ్రమించిన ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలకు భూపాలపల్లి బ్రాంచీ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. విజయం సాధించిన గండ్ర సత్యనారాయణరావుకు బ్రాంచీ కమిటీ తరపున అభినందనలు తెలిపారు.

## సత్తన్న గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

-బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు...



టేకుమట్ల డిసెంబర్ 03, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలలో భూపాలపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు గెలుపొందడంతో టేకుమట్ల చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్లు పంపిణీ చేసి, బాణసంచ కాల్చారు. ఈ సందర్భంగా టేకుమట్ల చౌరస్తా నుండి రామకృష్ణాపూర్ (టి) గ్రామం వరకు కా ంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు కేరింతలతో ఆనందోత్సాహాలతో కా ంగ్రెస్ పార్టీ నినాదాలు చేస్తూ బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూనేటి రమేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల యశ్వంత్, మచ్చ ప్రభాకర్, దాసరి కుమారస్వామి, దాసరి సంపత్, జంగ మధుకర్, కొయ్యల చిరంజీవి, పెరుమాండ్ల క్రాంతి, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కోల్గూరి అనిల్, తిప్పనవేని బాలయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సంబురాలు



చిల్పూర్, డిసెంబరు3 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లితోపాటు మండలం పరిధి గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీ రావడంతో కాంగ్రెస్ నాయకులు ఆదివారం సాయంత్రం సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పోవేణి నరేష్, మోతె వెంకటేష్, నీల కరుణాకర్, వెంకటేష్, గుర్రపు రాజు, మండల బీసీసెల్ అధ్యక్షులు కె.బాలరాజు, నరేందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డోర్నకల్ కాంగ్రెస్ కంచుకోట



మరిపెడ, డిసెంబర్3, ప్రభాతవార్త
డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ కంచుకోట అని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్‌లు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక శాసనసభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్‌కు 62169 ఓట్లు రాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు రామచంద్రునాయక్‌కు 114873ఓట్లు రాగ 52704ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రునాయక్ విజయం సాదించాడు. దీంతో పార్టీశ్రేణులు మున్సిపాలిటి కేంద్రంలో బాణా సంచాపేలుస్తూ డప్పుచప్పుళ్ల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం లో గత పాలకులు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిపెట్టకపోవడంతో కాంగ్రెస్‌పార్టీ నాయకుడైన రామచంద్రునాయక్ అభివృద్ధి చేస్తాడనే నమ్మకం తో అధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబ రీష, కాలం రవీందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య, అజీజ్, ఎల్లయ్య, శన్వాజ్‌పాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన రాము



మహబూబాబాద్, డిసెంబర్3, ప్రభాతవార్త
మహబూబాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా డాక్టర్ మురళినాయక్ భారీ మెజార్టీతో గెలువడంతో కాంగ్రెస్‌పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ సూరనేని రాము శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ గత పదేండ్లలో బిఆర్‌ఎస్ చేసిన అవినీతిని ప్రజలు తిప్పికొట్టారన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు చెయ్యని దందాలు అంటూ ఏమి లేవని అనేక అక్రమాలకు పాల్పడ్డారని వాటన్నింటిని గమనించిన ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రజలకు మంచిరోజులు వచ్చాయని అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ డబ్బు, మద్యంతో ప్రజలను కొనాలని చూసినా ప్రజలు మాత్రం కాంగ్రెస్‌కే పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటిలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.

# లక్షదీపోత్సవంలో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ నాయకురాలు



మహబూబాబాద్
నెహ్రూసెంటర్, డిసెంబర్3, ప్రభాతవార్త
మహబూబాబాద్ పట్టణంలో ఆదివారం స్థానిక బ్రహ్మంగారి ఆలయంలో పారిజాతం రాజేశ్వం రావు సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష దీపోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు, ఎమ్మెల్యే సోదరి లకావత్ పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆమె వెంట మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపుపై కురవిలో సంబరాలు

కురవి, డిసెంబర్3, ప్రభాతవార్త
డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు రామచంద్రునాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆదివారం మండలకేంద్రంలో కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నారు. మండలపార్టీ అధ్యక్షుడు నారాయణ రవీంద్రకుమార్, సిపిఐ నాయకులు నల్లు సుధాకర్‌రెడ్డి ఆదేవిధంగా మండల నాయకులు కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గెలుపుకు సహకరించిన ఓటర్లందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంబరాల్లో వీరభద్రం, మోహన్‌రావు, చిన్నం గణేష్, ఆనందం, వీరభద్రం, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబరానంటిన కాంగ్రెస్ సంబరాలు



గార్ల, డిసెంబర్3 ప్రభాతవార్త:
రాష్ట్రంలో కాంగ్రేస్‌పార్టి అనుకున్న విధంగా స్థానాలు గెలుచుకోవడమే కాక ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రేస్‌పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య గెలుపొందిన సందర్భంగా మండల కాంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణ, గుండా వెంకటరెడ్డి ఆద్వర్యంలో రంగులు చల్లుకొని, బాణాసంచా కాల్చి, సీట్లువంచి పాటలతో డాన్సులు చేసి మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు నవంబర్30న జరిగిన అసెంబ్లి ఎన్నికలలో రాష్ట్రంలో దొరల, నియంత కుటుంబపాలనకు రాష్ట్రప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో కోరంకనకయ్యను అత్యధిక మెజార్టితో గెలిపించారని, కాంగ్రేస్‌పార్టి ప్రకటించిన మెనిపెస్టో గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా ప్రవేశపెట్టి ప్రజలకిచ్చి మాటను నిలుపుకుంటు అభివృద్ధి కృషి చేస్తుందన్నారు. ప్రజాపరిపాలన కోసం ప్రజలు సరియైన తీర్పు ఇచ్చారని ఇది రాష్ట్రప్రజల విజయమని కొనియాడారు. పార్టిలో నాయకులు, కార్యకర్తలు సమిష్టగా కష్టపడి విజయానికి కృషి చేశారని, నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులున్నారు.

## కాంగ్రెస్ గెలుపుతో సిపిఐ సంబరాలు

మహబూబాబాద్, డిసెంబర్3, ప్రభాతవార్త



మహబూబాబాద్ నియోజకవర్గంలో సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ భారీ విజయం సాధించడంతో ఆదివారం సిపిఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల కౌంటింగ్ సెంటర్ నుండి నెహ్రూసెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ అవినీతి పాలనను అంతంమొందించేందుకే కాంగ్రెస్‌తో కలిశామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు బిఆర్‌ఎస్ అభ్యర్థులకు గుణపాఠం లాంటిదన్నారు. ప్రజాతీర్పును ఎవరైనా అంగికరించాల్సిందేనని అన్నారు. ఈ సంబరాల్లో సిపిఐ నాయకులు విజయ్‌సారధి, అజయ్‌సారధి, చిందిరాల జ్ఞానేశ్వర్, వెంకన్న, నవీన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురళినాయక్ గెలుపుతో గ్రామాల్లో సంబరాలు

### -ఆనందోత్సవాల్లో గ్రామాలు

మహబూబాబాద్‌రూరల్, డిసెంబర్3, ప్రభాతవార్త
మండలంలోని ఆయా గ్రామాల్లో డాక్టర్ మురళినాయక్ సమీప ప్రత్యర్థిపై 50171ఓట్ల మెజార్టీతో గెలువడంతో గ్రామాల్లో ఉన్న యువకులు, నాయకులు, కార్యకర్తలు ఆదివారం విజయోత్సవాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ గెలుపు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఖమ్మంలో కాంగ్రెస్ హవా

### -10కి 9 స్థానాలు కాంగ్రెస్ కైవసం

### -భద్రాచలంలో బీఆర్ఎస్ విజయం

ఖమ్మం, ప్రభాతవార్త
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించింది. 10కి 9 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. భద్రాచలం మినహా అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించారు. పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 56 వేల మెజార్టీ రాగా, ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావుకు 50 వేల ఓట్ల మెజార్టీ సాధించారు. మధిరలో మల్లు భట్టి విక్రమార్కకు 33 వేల మెజార్టీ రాగా, ఇల్లందులో 57 వేల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య ఘన విజయం సాధించారు. అశ్వారావుపేటలో జారె ఆదినారాయణకు 28 వేల ఓట్ల మెజార్టీ రాగా, పినపాకలో పాయం వెంకటేశ్వర్లుకు 34 వేల ఓట్ల మెజార్టీ వచ్చింది. వైరాలో కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ 33 వేల మెజార్టీ రాగా, కొత్తగూడెంలో కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు 26 వేల మెజార్టీతో గెలుపొందారు. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కేవలం ఖమ్మం అసెంబ్లీ స్థానంలోనే బీఆర్ఎస్ విజయం సాధించగా, ప్రస్తుత ఎన్నికల్లోనూ భద్రాచలం మాత్రమే గెలచి గత ఫలితాలను పునరావృతం చేసుకున్నట్లయింది. కాగా ఉమ్మడి జిల్లాలో నాలుగైదు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు విజయవకాశాలు ఉంటాయని అందరూ భావించినప్పటికీ సిట్టింగ్‌లకే తిరిగి సీట్లు కేటాయించిన ఫలితంగా ఇంతటి ఘోర పరజయాన్ని మూటగట్టుకుంది. కొత్తగూడెంలో బీఆర్ఎస్ భ్యర్థి వనమా వెంకటేశ్వరరావు మూడవ స్థానానికి పరిమితం కాగా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు సిపిఐ అభ్యర్థి కూనంనేనికి గట్టి పోటీ ఇచ్చారు. ప్రధానంగా ఖమ్మం నియోజకవర్గంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుల నడుమ పోటీ నువ్వా నేనా అన్నట్లు ఉంటుందని అందరూ భావించినప్పటికీ ఊహించని విధంగా తుమ్మల 50 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం హస్తం హవాకు అద్దం పడుతుంది. అదలా ఉండగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలుపొంది బీఆర్ఎస్‌లో చేరిన రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు, బానోతు హరిప్రియ, కందాళ ఉపేందర్‌రెడ్డిలను ఈ ఎన్నికల్లో ఓటమి చవి చూడటం సర్వత్రా చర్చనీయాంశం అయింది.

# గణపురం గడ్డపై సత్తన్న కాంగ్రెస్ జండా

**-గణపురంలో కాంగ్రెస్ పార్టీ జోష్..**
**-గణపురం, బుద్ధారంలో నాయకుల సంబరాలు**

**గణపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
గణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపొందడంతో మండల మొత్తం సంబరాలు జరుపుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణా రెడ్డిపై గండ్ర సత్యనారాయణ రావు 50వేల మెజార్టీ పైచిలుకుతో గెలుపొందడంతో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. సత్యనారాయణ రావు మండలమైన గణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మధ్యాహ్నం ఐదు గంటల నుంచి రాత్రి 12గంటల వరకు ఘనంగా సత్యనారాయణ రావు గెలుపుపై సంబరాలు జరుపుకున్నారు. సత్యనారాయణ రావు తన జీవిత ఆశయమైనటువంటి గెలుపును సాధించారని, తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజల ఆశయాలను సత్యనారాయణ రావు తీర్చాలని తెలిపారు. నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుంది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు మరింత రెట్టింపు ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగపల్లి వేణుగోపాలరావు, కట్కూరి



శ్రీనివాస్, దూడపాక శంకర్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, మామిళ్ల మల్లికార్జున్, ఆవుల రవి కిరణ్, పింగిలి సాధన్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రెడ్డి, పోశాల మహేష్, జోదు ప్రదీప్, దేసు ప్రదీప్, గొర్రె ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలు



**మల్హర్‌రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
మండలంలోని కొయ్యూర్ కూడలిలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు డెంచనాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి అనుపెద్ది రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా అమరుడు కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా జాతీయ బిసి సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య హాజరై మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 సంవత్సరంలో డిల్లీలో ప్రాణ త్యాగం చేసిన విశ్వబ్రాహ్మణ బిసి ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంత చారి తొలి అమరుడుని, రాష్ట్ర సాధనలో నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు నేనున్నాను అని ముందుకొచ్చి ప్రజల ఆశయాల కోసం ప్రత్యేక రాష్ట్రం గురించి తెలంగాణ రాష్ట్రం కావాలని రాష్ట్ర ప్రజలు, విద్యార్థులకు ఉద్యోగాలు రాక చాలా ఇబ్బంది పడ్డారు. కానీ ఎందరో మేధావులు అగ్ర నాయకుల వెనుకడుగు వేసిన తరుణంలో నేనున్నాను అని ముందుకు వచ్చి మన రాష్ట్రం గురించి తెలంగాణ సాధనలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంత చారి ఆశయాలను కొనసాగించాలని, వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు చంద్ర చారి, సీనియర్ నాయకులు బ్రహ్మచారి, తిరుపతి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాము, మహేష్, రమణ చారి, సమ్మయ్య, మల్లయ్య, బిసి సంఘం మండల సీనియర్ నాయకులు భద్రపు సమ్మయ్య, రాజమొగిలి, ఎస్సీ ముత్తయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**చిట్యాల, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
తెలంగాణ శాసనసభ ఎన్నికల ఫలితాలు భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించడం, కార్యకర్తల్లో జోష్ నింపింది. మండలకేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ అధిక శాసనసభ స్థానాలను కైవసం చేసుకోంది, అధికారంలోకి రావడాన్ని హర్షిస్తూ ఆదివారం మండలకేంద్రంతో పాటు పలు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు చేస్తూ బాణాసంచా కాలుస్తూ విజయోత్సవ ర్యాలీలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే



అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణ రావు గెలుపుతో సమిష్టి విజయంగా భావిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుట్ల తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీగా ఓట్లు రావడం పార్టీ కార్యకర్తలు స్వీట్లను పంచుకుంటూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ముకిరాల మధువంశీ కృష్ణ, కామిడి రత్నాకర్ రెడ్డి, గుండెకారి శ్రీనివాస్, కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, కాటేవుల సాయిలు, మూల శంకర్ గౌడ్, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, బుర్ర లక్ష్మణ్, బుర్ర శ్రీనివాస్, అల్లం రాజు, బొజ్జం వేణు, చిలకల రాయకొమురు, గంగాధర్, రవీందర్, బుర్ర మల్లేష్, చిలుముల రాజమౌళి, క్యాతం రాజు, జంగా శ్రీధర్, మార్కండేయ, శృంగారపు రంగాచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడిపల్లి ఉసిరిక వనంలో ఆధ్యాత్మిక శోభ..

**-కుటుంబ సమేతంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు, వన భోజనాలు**

**కాటారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
కాటారం మండలంలోని మేడిపల్లి అటవీలో గల ఉసిరిక వనంలో ఆదివారం కిరాణ వర్తక సంఘం అధ్యక్షులు కలికోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, వన భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కిరాణ వర్తక సంఘం నాయకులు, సభ్యులు కుటుంబ సమేతంగా చేరుకొని పలు ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. ఆధ్యాత్మికతతో ఉంటూ స్వామి వారిని వేడుకున్నారు. అనంతరం ఉసిరిక వనంలో ఏర్పాటు చేసిన వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు గంగిరెడ్డి లచ్చిరెడ్డి, అధ్యక్షులు కలికోట శ్రీనివాస్, దారం నగేష్ కుమార్, చిట్టూరి శ్రీనివాస్, శనిగరం మల్లారెడ్డి, ఇండ్ల మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, కట్ల రాజయ్య, తోడె రాజిరెడ్డి, కిరాణ దుకాణ యాజమానులు పాల్గొన్నారు.



## శ్రీకాంతచారికి ఘన నివాళి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



తెలంగాణ మలి ఉద్యమంలో అమరుడైన శ్రీకాంత్‌చారి గంభీరావుపేట మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద కొవ్వత్తులు వెలిగించి నివాళి ఘటించారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అమరులైన ఉద్యమకారుల కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ప్రాణాలు అర్పించిన శ్రీకాంత్‌చారిని స్మరించుకుని నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్వర్ణకారు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపొందడం పట్ల సంబురాలు

**చందుర్తి, ప్రభాతవార్త.**



వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ 14,298 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం టపాసులు పేల్చి సంబురాలు జరిపారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఓటమి చెందినప్పటికీ కుంగకుండా ప్రజా క్షేత్రంలో ఉండి ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలుపొందడం శుభ పరిణామం అన్నారు. అలాగే ఎంపిటిసి పులి రేణుక సత్యం ఆధ్వర్యంలో కూడా సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గంలో మొట్టమొదటి సారి బిసి నాయకుల్ని ఎమ్మెల్యేగా గెలిపించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, ఎండి.సలీం, గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా కాంగ్రెస్ జోరు

**మల్హర్‌రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
మంథని నియోజకవర్గంలో గల మల్హర్‌రావు మండలంలోని 15గ్రామ పంచాయతీలలో 22పోలింగ్ బూతుల ద్వారా నిర్వహించిన ఎన్నికల్లో ఈసారి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ గాలీ వీచింది. మండలంలో 18,431మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా అందులో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్‌కు 9,977ఓట్లు, బిఆర్ఎస్‌కు 6,811ఓట్లు, బిజెపికి 465ఓట్లు, బిఎస్‌పికి 210ఓట్లు పోలయ్యాయి. దీంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌కు 3,166ఓట్ల మెజారిటీ కైవసం చేసుకుంది. ఎప్పుడూ కూడా బిఆర్ఎస్‌కు లీడ్ ఇచ్చే మండలకేంద్రమైన తాడిచర్ల ఈసారి మాత్రం కాంగ్రెస్‌కు 637ఓట్లు అధికంగా రావడం విశేషం. దీంతో మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకుల్లో నూతన ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు.

## కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

**తరిగొప్పుల, డిసెంబరు3 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి అధికారాన్ని హస్తగతం చేసుకున్న సందర్భంగా ఆదివారం స్థానిక అంబేద్కర్ కూడలివద్ద కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారుమండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, బ్యాంగి శివకుమార్, సుంకరి యాదగిరి, శ్రవణ్‌రెడ్డి, దామెర లూకా, ఎడ్లనవీన్,రఘువంశీ పాల్గొన్నారు.

# ఈటల కోటలో.. కౌశిక్ రెడ్డి పాగ..

**- చిరకాల కోరిక నెరవేరిన వేళ..**
**- బిజెపి అభ్యర్థి ఈటలపై కౌశిక్‌రెడ్డి 17,488 ఓట్ల మెజార్టీతో గెలుపు.. సర్వత్ర సంబరాలు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:






కరీంనగర్ జిల్లాలో ఉద్యమాల పురటిగడ్డగా పేరుగాంచిన హుజురాబాద్ నియోజకవర్గంలో గురువారం జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికల్లో బిజెపి పార్టీ మాజీ శాసనసభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌పై ఆదివారం లెక్కించిన ఓట్ల లెక్కింపులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి 17వేల 488 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీనితో 20సంవత్సరాల ఈటల కోటలో.. పాడి కౌశిక్‌రెడ్డి పాగ వేసారు. 15సంవత్సరాలుగా శాసనసభ్యునిగా ఒక్కసారి గెలువాలన్న పాడి కౌశిక్‌రెడ్డి చిరకాల కోరిక ఆదివారం నెరవేరింది. 2018లో పాడి కౌశిక్‌రెడ్డి ఈటల రాజేందర్ చేతిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పరాజయం పొందారు. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుండి చివరి 22వరకు కౌశిక్‌రెడ్డి అంచలంచెలుగా లెక్కింపులో స్వల్ప అధికృత చాటుతూ వచ్చాడు. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ నాలుగు రౌండ్లలో స్వల్ప మెజార్టీ లెక్కింపులో కనిపించినప్పటికి వెనుకబడిపోయాడు. ఒక దశలో కాంగ్రెస్ పార్టీ ఒడితల ప్రణవ్‌బాబు మూడోవస్థానం నుండి రెండోవ స్థానంకు చేరుకున్నాడు. కౌశిక్‌రెడ్డి ఓట్ల లెక్కింపు వద్ద తన అనుమాయులతో ఉదయం 7గంటల నుండి కరీంనగర్‌లోనే ఉండిపోయాడు. ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా విజయం సాధిస్తాడని, బిజెపి పార్టీ వర్గాలతో పాటు పలు సర్వే సంస్థలు హుజురాబాద్ స్థానం బిజెపి గెలుచుకుంటుందని, గంటపదంగా చెప్పారు. ఈ విషయాన్ని కౌశిక్‌రెడ్డి గురువారం నుండి ఆదివారం ఉదయం వరకు ఎట్టి పరిస్థితులో బిజెపి వచ్చే పరిస్థితిలేదని, ఈ సారి ఒక్క సారి ప్రజలు నన్ను ఆశీర్వ దిస్తారని, 15వేల పై చిలుకు ఓట్లతో గెలుపొం దుతానని చెబుతూ వచ్చారు. 5మండలాల పరిధిలోని 109 గ్రామాలలో పోలింగ్ అయిన ఓట్ల సరళిని స్వయంగా లెక్కలేసుకున్నాడు. మొతంగా దళితబంధు లబ్దిదారులు, ప్రభుత్వం నుండి పెన్షన్ పొందుతున్న వారు కారు గుర్తుకే ఓటు వేస్తారన్న విషయం కౌశిక్‌రెడ్డిని కడదాక తీసుకువచ్చింది. 22రౌండ్లలలో ఓట్ల లెక్కింపు బిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తు ఎప్పుడు మొదటి స్థానంలో స్వల్ప మెజార్టీతో కొనసాగుతూ వచ్చింది. రెండోవ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్‌బాబు కొనసాగుతూ రాగ, బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పలు రౌండ్లు ముగిసేప్పటికి మూడోస్థానంలో ఉండిపోయారు. ఇల్ల ందకుంట, కమలాపూర్ మండలాల లెక్కింపు సమయంలో మూడోస్థానంలో ఉన్న ఈటల రెండోవ స్థానంలోకి వచ్చాడు. అయినప్పటికి బిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తును దాటి ఈటల ఇక ఆధిక్యత సంపాదించలేకపోయారు. 22వ రౌండ్ ముగిసిన సమయంలో ఈటల రెండోవ స్థానంలో ఉండిపోయారు. మూడోవస్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు ఉండిపోయారు. మొత్తం ఓట్లలో బిఆర్ఎస్ అభ్యర్థికి కౌశిక్‌రెడ్డికి 80వేల 3 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 330వచ్చాయి. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మొత్తం ఓట్లు 62వేల 845 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 615 వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబుకు మొత్తం ఓట్లు 52వేల 461 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 703 వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి 17వేల 488 ఓట్ల మెజార్టీతో గెలిపొందినట్లు ఎన్నికల అధి కా రులు ఫలి తాలు ప్రకటించి, అనం తరం గెలు పొందిన ధృవీకరణ పత్రా లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు కౌశిక రెడ్డికి అందజేసారు.

## నియోజకవర్గంలో సంబరాలు..

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి కారు గుర్తుపై 17,488 ఓట్లతో విజయం సాదించారన్న వార్తలు మీడియాలలో వెలువడడంతో జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలతో పాటు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి మిఠాయి తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

త్రిపురారం,3డిసెంబర్,ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి విజయం సాధించడంపట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలు చేతబూని భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించడంతోపాటు బాణాసంచా కాలుస్తూ ఆనందోత్సాహాల మద్య పరస్పరం మిఠాయిలు తినిపించుకుంటూ అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతరెడ్డి, కసిరెడ్డి నరేష్, చిలుముల శీను, పిబి రవి, పిబి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, భీమ్, తదితరులు ఉన్నారు. అదేవిదంగా మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి ర్యాలీలతో కాంగ్రెస్ జై అంటూ నినదించారు.

## గంభీరావుపేటలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అసెంబ్లీ ఫలితాలలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ అస్తగతం చేసుకోవడాన్ని హర్షిస్తు ఆదివారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. దారిపోడువున ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, పాపగారి రాజు, నాయకులు నుసురత్, ఖలీం, జుబేరు, యెల్లే బాలకృష్ణ, అక్భరోద్దిన్, గుడికాడి బాలయ్యలతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ టిడిపి ఇంచార్జి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

విడుదలైన శాసన సభ ఎనికల ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గెలవడం శుభ సూచికమని కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మానుక ప్రవీణ్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో టిడిపిలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డితో మంచి సంబంధాలున్నాయన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందని రేవంత్‌రెడ్డినే సిఎంగా ప్రకటించాలని రాత్రింబవళ్ళు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కష్టపడ్డారాని కాంగ్రెస్ లెజెండ్స్ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలకు టెలిగ్రామ్ ద్వారా మెమోరండం పంపించినట్లు తెలిపారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుపై సంబురాలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



శాసన సభ ఎన్నికల ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సంపాదించి ప్రభుత్వంను ఏర్పాటు చేసుకోవడం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేత దిశగా కృషి చేసి అభ్యర్థుల విజయానికి మూలం కారణమైన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డినే ముఖ్యమంత్రి చేయాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయ రమణారావు గెలుపుపై సంబరాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి శాసనసభ్యుడిగా చింతకుంట విజయరమణారావు భారీ మెజార్టీతో గెలవడంపై ఎలిగేడు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సంబరాలు చేసుకొని పంపిణీ చేశారు. పదిసంవత్సరాలుగా విజయ రమణారావు గెలుపు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గెలుపు పై ఆనందం వ్యక్తిం చేస్తూ పెద్ద ఎత్తున టపాకల్ పీల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు సింధుజ, గొల్లె కావేరి, ఎల్లవ్వ అర్చనపెల్లి వెంకటేశ్వరరావు, శ్వేత, సంతోష్‌రావు, ఎలిగేడు ఉపసర్పంచి కె. వెంకటేశ్వరరావు, నాయకులు సత్యం, వెంకటేష్, అమ్ముల శ్రీనివాస్, అమ్ముల రమేష్, మామిడాల రమేష్, సత్యనారాయణ, పర్శారాములుగౌడ్ పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో చింతకుంట విజయరమణారావు గెలుపు సంబరాలు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున ఎస్సీ కాలనీలో చింతకుంట విజయ రమణారావు భారీ మెజార్టీతో ఎన్నికైన సందర్భంగా మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాణా సంచాలు కాల్చి, అనంతరం స్వీట్లు పంపిణీ చేసిన ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ పాషా, అమరగాని సాయి గౌడ్, కళ్లెం నరసింహారెడ్డి, వడ్లూరి చంద్రమౌళి, నెరువట్ల రాజు, బెజ్జంకి రవి, నెరువట్ల దుర్గ స్వామి, ఎలకపల్లి మహేష్, నెరువట్ల మనోజ్, న్యాతరి ఆశిష్, మానుమండ్ల నరసయ్య, నెరువట్ల శంకరయ్య, మానుమండ్ల మల్లేశం, నేరువట్ల రాజయ్య, మొదుంపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఆధిక్యతను చాటుకున్న కాంగ్రెస్






ప్రభాతవార్త, సూర్యాపేట :

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ విజయబావుటా ఎగురవేసింది. నాలుగు నియోజకవర్గాల్లో మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందగా సూర్యాపేటలో మాత్రం బిఆర్ఎస్ గెలుపొందింది. కోదాడలో నలమాద పద్మావతిరెడ్డి(కాంగ్రెస్), హుజూర్‌నగర్‌లో నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి(కాంగ్రెస్), తుంగతుర్తిలో మందుల సామేలు(కాంగ్రెస్), సూర్యాపేటలో గుంతకండ్ల జగదీష్‌రెడ్డి(బిఆర్ఎస్) గెలుపొందారు. జగదీశ్వర్‌రెడ్డి సూర్యాపేట నుండి వరుసగా మూడవసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కించడం ప్రారంభించారు. పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ అభ్యర్థులకే మెజార్టీ ఓట్లు వచ్చాయి. వివిధ శాఖల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్‌కే మొగ్గు చూపారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకే పోస్టల్ బ్యాలెట్‌లో ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఆ తరువాత ఉదయం 8:30 గంటలకు రౌండ్ల వారీగా లెక్కలు ప్రారంభించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆయనకు 1,16,707 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 71,819 ఓట్లు వచ్చాయి. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి రఘుకు 8280 ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డికి 3715 ఓట్లు వచ్చాయి. సైదిరెడ్డిపై నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 48,075 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,47,592 ఓట్లు ఉండగా 2,13,702 ఓట్లు పోలయ్యాయి. 24 మంది అభ్యర్థులు పోటీ చేశారు. పలువురు అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రాలేదు. పోస్టల్ బ్యాలెట్‌లో కూడా ఉత్తమ్‌కుమార్‌రెడ్డికే ఎక్కువ ఓట్లు వచ్చాయి. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలుకు 1,28,311 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌కు 78,058 ఓట్లు వచ్చాయి. 50,253 ఓట్ల మెజార్టీతో మందుల సామేలు గాదరి కిషోర్‌పై విజయం సాధించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 2,23,496 మంది ఓటర్లు ఉండగా 14 మంది అభ్యర్థులు పోటీ చేశారు. పలువురు అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రాలేదు. సూర్యాపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిపై 4605 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నియోజకవర్గంలో 2,03,564 ఓట్లు పోలవగా జగదీశ్వర్‌రెడ్డికి 74,433 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్‌రెడ్డికి 68,685 ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావుకు 13,734 ఓట్లు వచ్చాయి. ఈ నియోజకవర్గంలో 20 మంది అభ్యర్థులు పోటీ చేశారు. పోస్టల్ బ్యాలెట్‌లో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చాయి. జగదీశ్వర్‌రెడ్డి మూడవసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌పై 58,172 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. కోదాడ నియోజకవర్గంలో 2,06,676 ఓట్లు ఉండగా 34 మంది అభ్యర్థులు పోటీ చేశారు. పద్మావతిరెడ్డికి 1,25,783 ఓట్లు రాగా బొల్లం మల్లయ్యయాదవ్‌కు 67,611 ఓట్లు వచ్చాయి. 58,172 ఓట్ల భారీ మెజార్టీతో పద్మావతిరెడ్డి గెలుపొందారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత కాంగ్రెస్ అభ్యర్థులకు కలిసొచ్చింది. అంతే కాకుండా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు కూడా ఈ ఎన్నికల్లో ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఎన్నికలకు ముందు నుండే ఆరు గ్యారెంటీలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరచి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో కాంగ్రెస్ గెలుపుకు దోహదపడిందని రాజకీయ విశ్లేషకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. మొదటి నుండి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని పదే పదే ఎన్నికల ప్రచార సభల్లో ప్రజలకు తెలిపారు. సదరు విషయాన్ని రాష్ట్ర ప్రజలు రుజువు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టాలని నిర్ణయించుకుని గెలిపించారనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. ముఖ్యంగా నిరుద్యోగులు, యువత, ఉద్యోగులు బిఆర్ఎస్ పట్ల అసంతృప్తితో ఉండడంతో కాంగ్రెస్‌కు అనుకూలించింది. సదరు అసంతృప్తిని క్యాచ్ చేసుకోవడంలో కాంగ్రెస్ సఫలీకృతమైంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ దశల వారీగా బిఆర్ఎస్‌పై జరిపిన పోరాటానికి ఎట్టకేలకు ఫలితం దక్కింది. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒకసారి అవకాశం ఇవ్వాలని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేయడంతో ఓటరు దేవుళ్లు కనికరించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా అవకాశం కల్పించారు. ఇదిలా ఉండగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కౌంటింగ్ హాల్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. గెలిచిన అభ్యర్థులు ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు అధికారులు అనుమతి ఇవ్వలేదు. మద్యం దుకాణాలను పూర్తిగా బంద్ చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ గట్టి నిఘా ఉంచింది. హుజూర్‌నగర్, సూర్యాపేట, తుంగతుర్తి ఫలితాలు ముందుగానే వెలువడ్డాయి. కోదాడ ఫలితం ప్రకటించడంలో ఆలస్యమైంది. ఉదయం 6 గంటలకే ఏజెంట్లు, అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులంతా అక్కడే ఉండి రౌండ్ల వారీగా ఫలితాలను తెలుసుకున్నారు. గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు ధృవీకరణ పత్రాలను అందజేశారు.

## ధృవీకరణ పత్రాలు అందుకున్న గెలిచిన అభ్యర్థులు




ప్రభాతవార్త, సూర్యాపేట : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఆదివారం ఆయా జిల్లా ఎన్నికల అధికారుల నుండి ధృవీకరణ పత్రాలను స్వీకరించారు. నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నలమాద పద్మావతిరెడ్డి, గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, మందుల సామేలు, వేముల వీరేశం, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీర్ల అయిలయ్య, బత్తుల లక్ష్మారెడ్డి, నేనావత్ బాలునాయక్, కుందూరు జయవీర్‌రెడ్డిలు ధృవీకరణ పత్రాలను తీసుకున్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ

### ఎస్పీ రాహుల్‌హెగ్డే



సూర్యాపేటక్రైం, డిసెంబర్ 3, ప్రభాతవార్త: ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు జిల్లా పోలీస్ శాఖ పటిష్ట ప్రణాళికతో పని చేసి ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకుండా జిల్లాలో ఎన్నికలకు రక్షణ బందోబస్తు కల్పించాం అని, ప్రశాంతంగా నిర్వహించాం అని ఎస్పీ రాహుల్‌హెగ్డే తెలిపారు. ఎన్నికల కౌంటింగ్‌ను ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటరావు కలిసి పర్యవేక్షణ చేసారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పోలీస్‌శాఖ సహకరించిన ఓటర్లుకు, ఉద్యోగులకు, మీడియా ప్రతినిధులకు అందరికి ధన్యవాదాలు తెలుపుతు న్నాను, ఎన్నికల బందోబస్తులో అనునిత్యం శ్రమించి పనిచేసిన జిల్లా పోలీస్ సిబ్బందిని అభినందిస్తున్నాను అని అన్నారు. ఎన్నికలు, ఎన్నికల లెక్కింపు అంతా ప్రశాంతంగా జరిగాయి, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆంక్షలు కొన సాగుతాయి నిఘా, పెట్రోలింగ్, తనిఖీలు కొనసాగిస్తాం అని ఎస్పీ అన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



ఆలేరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పై 49256 అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేటలో కాంగ్రెస్ నాయకులు మట్టిపల్లి సిద్దిరాజు, గ్రామశాఖ అధ్యక్షులు పల్లె శ్రీనివాస్‌గౌడ్, ఆధ్వర్యంలో బాణసంచాలు పేర్చి సీట్లు పంపిణీ చేస్తూ ఘనంగా సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి సిద్ది మల్లయ్య, కుల్ల సిద్దులు, నర్సింహులు, సత్తయ్య, ఖమ్మంపల్లి శ్రీరాములు, వస్పరి మల్లేష్, వట్టిపల్లి రాములు, లక్ష్మణ్, శ్రీనివాస్, జహంగీర్‌కుమార్, యువజన నాయకులు పర్శి నరేష్, కుల్ల శేఖర్, వినయ్, గజరాజు, ప్రకాష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం




**49,204 మెజారిటీ కైవసం -వెల్లువెత్తిన శ్రేణుల సంబరాలు**

యాదగిరిగుట్ట ప్రభాతవార్త: ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఆలేరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిపై 49,204 ఓట్ల మెజారిటీతో బీర్ల ఐలయ్య విజయం సాధించారు. ఆలేరు నియోజకవర్గ ఓట్ల లెక్కింపు వివరాలు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు 1,21,102 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతకు 71,898 వచ్చాయి. బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్‌కు 9,560 వచ్చాయి. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు భారీ ఎత్తున ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో ఆలేరు నియోజకవర్గ ప్రజలు గెలిపించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మీడియాతో మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీములను కచ్చితంగా అమలు చేస్తానని అన్నారు. ఆలేరును రెవెన్యూ డివిజన్, కొత్త మండలాల ఏర్పాటు, కొండపైకి ఆటోలు వెళ్లేలా కృషి చేస్తానన్నారు. ఊహించని మెజారిటీతో గెలిపించిన ఆలేరు ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు.